తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల

ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్

మహబూబాబాద్

బుధవారం

29 అక్టోబర్ 2025






Follow :



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం

- 30 గ్రామాల్లో 175 మంది లబ్ధిదారులు ముందుకు రాని వైనం...
- స్లాబ్ దశలోనే నిలిచిపోయిన ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులు...
- పట్టించుకోని హౌసింగ్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు...
- అర్హులైన ఇతరులకు అవకాశం కల్పించాలి....
- గ్రామాలలోని నిరుపేద లబ్ధిదారుల వేడుకోలు...

చెన్నారావుపేట, అక్టోబర్ 28 (జనం సాక్షి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నిర్లక్ష్యం స్పష్టంగా కనపడుతుంది. హౌసింగ్ అధికారుల పట్టింపు లేని తనం ఇల్ల నిర్మాణ పనులు ప్రారంభం కాని ఆయా గ్రామాల ఇందిరమ్మ కమిటి సభ్యులు, పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదనే ఆరోపణలు బాహాటంగా వినిపిస్తున్నాయి. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. మొదటి విడతలో సొంత ఇంటి స్థలం ఉంటే ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ఎంపిక ఇందిరమ్మ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపికను చేపట్టారు. అంతేకాక అమీనాబాద్ గ్రామాన్ని ఇందిరమ్మ మోడల్ విలేజ్ గా ఎంపిక చేశారు. అదేవిధంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను నిర్మించి దాని ప్రకారమే లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవాలని సైతం సూచించింది. చెన్నారావుపేట మండలంలోని 30 గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, హౌసింగ్ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 505 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేశారు.

**ముందుకు రాని 175 మంది ఇందిరమ్మ లబ్ధిదారులు....**

మండలంలోని 30 గ్రామాలలో 175 మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు చేపట్టడానికి ముందుకు రాలేదు. ఇప్పటివరకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను కూడా ప్రారంభించలేదు. 30 గ్రామాలలో 505 ఇళ్లను మంజూరు చేశారు. ఇందులో 330 మంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించి నిర్మాణ పనులను చేపడుతున్నారు. ఈ నిర్మాణ పనులు సైతం వివిధ దశలలో ఉన్నాయి. దశలవారీగా లబ్ధిదారులకు అకౌంట్లలో డబ్బులు కూడా పడుతున్నాయి. కాని ఇంకా 175 మంది లబ్ధిదారులు ఇప్పటివరకు ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించుకోలేదు. హౌసింగ్ ఏఈ నిర్లక్ష్యం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శుల పట్టింపులేని తనం మూలంగానే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు గ్రామాలలో ముందుకు కొనసాగడం లేదనే విమర్శలు లేవనెత్తుతున్నాయి.

**గ్రామాల వారిగా ఇందిరమ్మ ఇళ్ల పురోగతి....**

16 చింతల తండాలో 6 ఇల్లు మంజూరు కాగా 3 ఇల్లు మాత్రమే నిర్మాణ దశలో ఉన్నాయి. 3 ఇళ్లను ఇప్పటివరకు ప్రారంభించలేదు. అక్కల్ చెడలో 20 ఇళ్లకు 17 ఇల్లు ప్రారంభించగా 3 ఇల్లు ప్రారంభం కాలేదు. అమీనాబాద్ లో 100 ఇళ్లకు 29 ఇల్లు మాత్రమే ప్రారంభమయ్యాయి. 71 మంది లబ్ధిదారులు ఇప్పటివరకు ప్రారంభించుకోలేదు. అమృతండాలో 8 ఇల్లు మంజూరు కాగా 6 ఇల్లు ప్రారంభం కాగా 2 ప్రారంభానికి నోచుకోలేదు. బాపునగర్ లో 7 ఇళ్లకు 5 ఇల్లు ప్రారంభం 2 ప్రారంభం కాలేదు. మిగతా 11లో..

## ప్రభుత్వ ఉద్యోగులు విజిలెన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 28(జనంసాక్షి):** ప్రభుత్వ ఉద్యోగులకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్‌పై అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా సమగ్రత, అవినీతి నిర్మూలన, లంచం ఇవ్వచూపడం, తీసుకోవడం నేరం వంటి అంశాలపై అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి నవంబరు 2వ తేదీ వరకు విజిలెన్స్ మనందరి బాధ్యత అనే థీమ్‌తో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులకువిజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ పై అవగాహన కల్పించడం, అటవీ శాఖ సహకారంతో విజిలెన్స్ అంశంపై విరివిగా మొక్కలు నాటడం, పబ్లిక్ సెక్టార్ , బ్యాంకులలో నైతిక పద్ధతులు, పారదర్శకతను ప్రోత్సహించడం, ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, విజిలెన్స్ ఉద్యోగులు, విద్యార్థులతో వాకథాన్, ప్రభుత్వ కార్యాలయాల్లో పబ్లిక్‌లో అవినీతి నిర్మూలనపై విద్యార్థులచే క్విజ్ పోటీలు, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమగ్రత, పారదర్శకతను ప్రోత్సహించడంలో ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులను పాల్గొనేలా చేయడం. అవినీతి అవకాశాలను తగ్గించడానికి వ్యవస్థలు, ప్రక్రియలను బలోపేతం చేయడం. అవినీతి రహిత సమాజం కోసం అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. దేశ సమగ్రత, చేసే పనుల్లో పారదర్శకత, జవాబుదారీతనం, సంక్షేమ పథకాలను ప్రజలకందించి వాటి అమలు సక్రమంగా అమలయ్యేలా చూడడం, వాటిపై మరింత దృష్టి సారించాలన్నారు. అయితే ప్రజలకు జవాబు దారీతనంగా ఉన్నప్పుడు చేసే పనికి సార్ధకత ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ విధుల్లో బాధ్యతాయుతంగా పనిచేయాలని, అవినీతికి అవకాశం ఇవ్వరాదన్నారు. ఎక్కడ అవినీతి ఉంటుందో ఆ వ్యవస్థకే వేరు కుళ్లు సోకిన విధంగా ప్రమాదం సంభవించే అవకాశం ఉందన్నారు. అందుకు అవకాశం ఇవ్వకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ ద్వారా రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, విజిలెన్స్ ఎన్ఫోర్జ్మెంట్ ప్రాంతీయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదవాలి

- మీ ఆరోగ్య పరిరక్షణ కె హెల్త్ కార్డు
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





**జనగామ ప్రతినిధి, అక్టోబర్ 28(జనంసాక్షి):** నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వం ఉన్నత మైన చదువు, మెరుగైన పౌష్టికాహారం అందిస్తున్నదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. లింగాల ఘనపూర్ లోని కేజీవీబీ విద్యార్థులకు మంగళవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చేతుల మీదుగా ట్రంకు పెట్టెలను పంపిణి చేసారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ...... విద్యార్థుల అవసరాల ను పరిగనిస్తూ... ట్రంకు పెట్టెలను పంపిణి చేస్తున్నామన్నారు. దీని ద్వారా ఎవరి వస్తువులు వారు సపరెట్ గా, భద్రంగా పెట్టుకోవచ్చాన్నరు. పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశిస్తూ...చక్కగా ఒక ప్లాన్ ప్రకారం గా ప్రిపేర్ కావాలన్నారు. దిక్సూచి కార్యక్రమంలో భాగంగా.. విద్యార్థులందరికీ హెల్త్ కార్డు ఇచ్చామని... దానిలో నమోదు చేసిన పరీక్షలన్నీ చేస్తారని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు చదువు తో పాటు.....ఆరోగ్యాన్ని కుడా కాపాడు కోవాలన్నారు. పరీక్షల లో వచ్చిన రిపోర్ట్ లకి అనుగుణంగా మెడికల్ అధికారులు ఇచ్చిన మందులను వాడాలన్నారు. తల్లిదండ్రులకు హెల్త్ కార్డు లను చూపించి... మీ ఆరోగ్యం మీద వారికి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం నెల్లూట్ల లోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని...సరిపడా టార్ఫాలిన్ లు, తేమ కొలిచే యంత్రాలు మొదలగునవి సమకూర్చుమన్నారు. కొనుగోలు అయిపోయిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ట్యాగ్ చేసిన మిల్లు కి తరలిస్తున్నారని... రైతుల కు త్వరగా నగదు చెల్లించేందుకు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో వివరాలను నమోదు చేస్తున్నారన్నారు. అన్ని ధాన్యం కొనుగోలు సెంటర్ లను ఆన్లైన్ లో ఏర్పాటు చేయడం జరిగిందని.... వరికోత ల ఆధారంగా ఫిజికల్ గా కుడా అన్ని వసతులతో ప్రారంభించేందుకు కొనుగోలు సెంటర్ లు సిద్ధం గా ఉన్నాయన్నారు. తుఫాను నేపథ్యంలో.. వాతావరణ శాఖ హెచ్చరించినందున రైతులు అందుకు అనుగుణం గా వరి కోత లను చేసి... కొనుగోలు సెంటర్ లకు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమాలలో తహసీల్దార్ రవీందర్, జీసీడి వో గౌసియా, స్పెషల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు

## టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడిగా కోరుకొప్పుల రాజు



**స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 28 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్టేషన్ ఘనపూర్ మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడిగా కోరుకొప్పుల రాజు, ప్రధాన కార్యదర్శిగా ముడిదె రాము,ఉపాధ్యక్షు లుగా ఎండి సలావుద్దీన్, రజియా, కార్యవర్గ సభ్యులు గా జీ రవి,బి శ్రీకాంత్,బి స్లీవరాజు,బి విజయ్ కుమార్, డి సైదబాబు, డి శ్యామల, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ గా టి కిరణ్, వివోటిటి కన్వీనర్ గా ఆరిఫ్ రియాసిద్దీన్ లు ఎన్నికైనట్లు తెలియజేశారు. అనంతరం మండలం లోని వివిధ విద్యారంగ సమస్యలపై చర్చించి,ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి అందరూ కలిసి కృషి చేస్తామ ని తెలియజేశారు.ఈసందర్భంగా మండల అధ్యక్షుడు కోరుకుప్పల రాజు,ప్రధాన కార్యదర్శి ముడిదె రాము ఆధ్వర్యంలో మండల కార్యవర్గం మండల విద్యాధికారి జి కొమురయ్యని మండల వనరుల కేంద్రంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. 2025-26 విద్యా సంవత్సరంకు గాను ఎన్నుకోబడిన నూతన కార్యవర్గ వివరాలను అందించడం జరిగింది.

## టీఆర్పీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్



**బెల్లంపల్లి, అక్టోబర్ 28, (జనంసాక్షి):** తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా కార్యదర్శిగా బెల్లంపల్లి నియోజ కవర్గం నెన్నెల మండలం కోణంపేట గ్రామానికి చెందిన రాంటెంకి శ్రీనివాస్ నియామకం అయినట్టు రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న వెల్లడించారు. ఇటీవల జరిగిన ఉమ్మడి జిల్లా సమావేశంలో రాంటెంకి శ్రీనివాస్ పేరును ఉమ్మడి జిల్లా ఇంచార్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్ అధిష్టానానికి పంపగా రాష్ట్ర కార్య వర్గం ఆమోదం తెలిపి, మొదటి విడతలో ఎంపిక చేసినట్లు శ్రీనివాస్ తెలి పారు. తనను నమ్మి పదవి ఇచ్చిన రాష్ట్ర కార్యవర్గానికి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా టీఆర్పీ పార్టీ బలో పేతానికి కృషి చేసి బాహుజన రాజ్యాధికారం కోసం పోరాడుతానని తెలిపారు.

## కుక్కల బెడదల నుండి ప్రజలను కాపాడండి

### - ఎంసిపిఐయూ డిమాండ్

**బెల్లంపల్లి, అక్టోబర్ 28, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎంసిపిఐయూ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎంసిపిఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్ర ప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని 31వ వార్డులో వృద్దురాలికి కుక్క కరవటంతో తీవ్ర రక్తస్రావం అయిందని, అదే సందర్భంలో చిన్నపిల్లలు గనుక ఉంటే ఆ చిన్నపిల్లలను కుక్కలు చంపేసేవని అన్నారు. కుక్కలను ఊరు అవుతల వదిలి పెట్టాలని, కుక్కల బెడద నుండి పట్టణ ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయూ బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, తోగరి రాహుల్, పోలోజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలి

- సిపిఎం మండల కార్యదర్శి సాదం రమేష్



**స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 28 (జనంసాక్షి) :** వ్యవసాయ అధికారులు వ్యవసాయంపై రైతులందరికీ అవగాహనసదస్సులు నిర్వహించాలని సిపిఎం మండ ల కార్యదర్శి సాదం రమేష్ అన్నారు. చిల్పూర్ మండ లంలోని వ్యవసాయ రైతులందరికి ఈయాసింగ్ సీజన్లో అవగాహనా సదస్సులు నిర్వహించాలని కోరుతూ మంగళవారం మండల వ్యవసాయ అధికారికి పలు సమస్యలతోకూడిన వినతిపత్రం అందజేశారు.అనం తరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ మండలంలో యాసింగ్ ఎక్కువగా వరి, మొక్కజొన్న పంటలు. రైతులు వేస్తారు. కాని రైతులు వారికీ ఇష్టం వచ్చిన విత్తనాలు అక్కడ అక్కడ కొను గోలు చేసి తీసుకొచ్చి పంటలు వేసిన తరువాత పంట లు దిగుబడి సరిగ్గ రాక రైతులు నష్టపోతున్నారని అన్నారు.గత 10 సంవత్సరాలనుండి రైతుల సమస్య లు ప్రభుత్వాలు గాలికొదిలేసి ఉచిత పథకాల పేరుతో రైతులువాడే ఎరువుల, పురుగుల మందుల ధరలు పెంచి సబ్సిడీలను ఎగనా మంపెట్టి రైతులు పండించి న పంటలకు సరైన గిట్టుబాటు ధరలు కలిపించకుండా రైతులను అప్పుల పాలు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు, వర్షకాలంలో రైతులు వేసిన పంటలకు కనీసం యూరియా అందించడం లో విఫలం అయినాయని అన్నారు. కొత్త కొత్త విత్తనాలను అమ్మే ఆర్టిలైజర్ షాపులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్య లు పరిష్కరించని ఎడల రైతులందరిని ఏకంచేసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో ముడిక బీమయ్య, సాదం రామరాజు, ఊరడి లింగయ్య పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా మహిళా డైరీ ఏర్పాటు

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల, అక్టోబర్ 28 (జనంసాక్షి):** ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా పరకాల మహిళ డైరీ ఏర్పాటు చేస్తున్నామని శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మంగళవారం రోజున పరకాల మహిళా పాల ఉత్పత్తి దారుల సొసైటీ (డైరీ ) సభ్యుల సమావేశాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో సొసైటీ సేవలు అందించాలన్నదే తమ లక్ష్యమని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. పరకాల మహిళా డైరీ గురించి పూర్తిగా అవగాహన కల్పించిన తర్వాతే ప్రారంభిస్తామని అన్నారు. చట్ట ప్రకారం, ప్రభుత్వాని బంధనల ప్రకారం డైరీ ని ఏర్పాటు చేస్తేనే ప్రభుత్వం నుండి నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు.ప్రభుత్వ సంస్థల నుండి సబ్సిడీ నిధులు రావాలంటే మన సభ్యత్వం వాటాదనం మూలధనం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మన సొసైటీకి దామర మండలం కేంద్రంలో 10 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించామన్నారు. మెజార్టీ కుటుంబాలను మన డైరీ సొసైటీలో చేర్పించుకోవాలని, మొదట పరకాల, నడికూడ మండల కేంద్రాలలో పాలసేకరణ జరుగుతుందని, సొసైటీ మెంబర్లకు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు అందిస్తామన్నారు. గేదెల పెంపకం, పాల సేకరణ, దాన, పశు గ్రాసం, వైద్య సదుపాయాలు తదితర అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు. కావున అందరూ డైరీ సొసైటీలో భాగస్వాములై, సొసైటీ పరిధిలో ఎక్కువ మహిళలను చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ డి ఆర్‌డిఓ శ్రీనివాస్, మెప్మా అధికారులు, డిసిఓ అధికారులు, ఏపీఎంలు, సీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు అమలు చేయలేని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం

- బిజెపి మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ

**శాయంపేట, అక్టోబర్ 28 (జనంసాక్షి):** శాయంపేట మండల కేంద్రంలో భార తీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో శాసనసభ ఎన్నికల సమయంలో మోసపూరితమైన 6 గ్యారంటీలు ఎన్నికల హామీలను రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపుగా రెండు సం వత్సరాలు గడిచినప్పటికీ ఇప్పటివరకు ఏ ఒక్క గ్యారెంటీని కూడా అమలు చేయకపోవడంతో దానికి నిరసనగా శాయంపేట మండల కేంద్రం లోని చౌరస్తా నుండి తాసిల్దార్ కార్యాలయానికి బిజెపి శ్రేణులతో ర్యాలీగా వెళ్లి మం డల తాసిల్దారు కి మెమోరండం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భ ంగా మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ మరియు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి ఇరువురు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలతోపాటు 420 హామీలను నెరవేరుస్తానని చెప్పిన కాంగ్రెస్, ఇప్పటివరకు ఏ ఒక్క గ్యారెంటీని అమలు చేయ లేదని కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి మోసపూరి తమైన హామీలను నమ్మి విశ్వాసంతో ఆ పార్టీకి ఓటు వేసిన ప్రజలను మోసగించిందని కాంగ్రె స్ పార్టీ రైతులను, మహిళలను, వృద్ధులను, నిరుద్యోగులను ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని వర్గాల




ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని కాంగ్రెస్ పరిపాలన ఇదే విధంగా కొనసాగితే రానున్న రోజులలో ప్రజలు కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారని అన్నారు. అదేవిధంగా బిజెపి పార్టీ ప్రజల మద్దతుతో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రతి గ్రామం ప్రతి వాడలో ఎత్తి చూపెడ తామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, బాసని విద్యాసాగర్, వనం దేవరాజ్, కోడెపాక సంజీవరావు, మాజీ మండల అధ్యక్షుడు గడ్డం రమేష్, జిల్లా యువ మోర్చా కార్యదర్శి లడే శివ, ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, మామిడి విజయ్ మండల ఉపాధ్యక్షుడు కోమటి రాజశేఖర్, సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్ రెడ్డి,భూత్ అధ్యక్షులు మునుకుంట్ల చంద్రమౌళి, పున్నం సాంబయ్య, గొలుసు రాజు, పాల్గొన్నారు .

# పోచన్నపేటలో ఇసుక ట్రాక్టర్ల అడ్డగింత




### భూగర్భ జలాల అడుగంటుతున్నాయని రైతుల ఆగ్రహం

**బచ్చన్నపేట అక్టోబర్ 28 ( జనం సాక్షి):**మండలం లోని పోచన్నపేట గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల పేరిట రైతులు సాగు చేసుకుంటున్న భూముల కింద ఇసుక రవాణా చేయడం పై గ్రామ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణకు వచ్చిన రెవిన్యూ ఇన్స్పెక్టర్ వంశీకృష్ణ తో రైతులు మాట్లాడుతూ అడ్డగోలుగా పగలు రాత్రి తేడా లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారని ఇందిరమ్మ ఇండ్ల పేరు తో కొంతమంది పక్క ఊర్లకు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని, మండలం లోని ఇతర గ్రామాల కు కూడా ఇసుక తరలించొచ్చు అని మండల రెవెన్యూ అధికారులు టోకెన్లు ఇవ్వడం సరికాదని ఆవేదన వ్యక్తపరిచారు. అలా చేయడంవల్ల భూగర్భ జలాలు అడుగం టుతున్నాయని అన్నారు. కొంతమంది టోకెన్ల పేరుతో అక్రమ రవాణా చేస్తూ డబ్బులు దండుకుంటున్నారని,ఇసుక రావాణకు అధికారులు రైతులకు ఇబ్బంది లేకుండా పంట పొలాలు లేని చోట పరిశీలించాలి అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేసి ఇసుక ట్రాక్టర్లను అడ్డుకొని రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేశామన్నారు. వంశీ కృష్ణ తెలిపారు. అనంతరం వంశీకృష్ణ మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలగ కుండా చూడాలని చెప్పడం తో పాటు టోకెన్ కు రెండు ట్రిప్పులు మాత్రమే రవాణా చేయాలని, అడ్డగోలుగా తరలిస్తే కఠిన చర్యలుంటాయని అన్నారు.కార్యక్రమం లో రైతులు తుప్పతి బాలరాజు, రెంట సమేష్, తుప్పతి శ్రీనివాస్, బండ ఐలయ్య,నాగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు

# మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే రేవూరి



**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 28 (జనం సాక్షి) :** పరకాల నియోజకవర్గంలోనిప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా పరకాల పరకాల మహిళా డైరీ ఏర్పాటు చేస్తున్నామని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవార హనుమకొండ భవాని నగర్ లోని వారి స్వగృహం నందు పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల సొసైటీ (డైరీ ) సభ్యుల సమావేశాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో సొసైటీ సేవలు అందించాలన్నదే తమ లక్ష్యమని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. పరకాల మహిళా డైరీ గురించి పూర్తిగా అవగాహన కల్పించిన తర్వాతే ప్రారంభి స్తామని అన్నారు. చట్ట ప్రకారం, ప్రభుత్వానిబంధనల ప్రకారం డైరీ ని ఏర్పాటు చేస్తేనే ప్రభుత్వం నుండి నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు.ప్రభుత్వ సంస్థల నుండి సబ్సిడీ నిధులు రావాలంటే మన సభ్యత్వం వాటాదనం మూలధనం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మన సొసైటీకి దామర మండలం కేంద్రంలో 10 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించామన్నారు. మెజార్టీ కుటుంబాలను మన డైరీ సొసైటీలో చేర్పించుకోవాలని, మొదట పరకాల, నడి కూడా మండల కేంద్రాలలో పాలసేకరణ జరుగుతుందని, సొసైటీ మెంబర్లకు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు అందిస్తామన్నారు. గేదెల పెంపకం, పాల సేకరణ, దాన, పశుగ్రాసం, వైద్య సదుపాయాలు తదితర అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు. కావున అందరూ డైరీ సొసైటీలో భాగస్వాములై, సొసైటీ పరిధిలో ఎక్కువ మహిళలను చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ డి ఆర్ డి ఓ శ్రీనివాస్, మెప్మా అధికారులు, డిసిఐ అధికారులు, ఏపీఎంలు, సీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలి



### సిపిఎం జిల్లా నాయకులు ఈసంపల్లి బాబు...

**చెన్నారావుపేట, అక్టోబర్ 28(జనం సాక్షి):** ప్రభుత్వ భూమి సర్వే నెంబరు 259 /1/1 లో లింగగిరి గ్రామ శివారులో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలనిసిపిఎం జిల్లా నాయకులు ఈసంపల్లి బాబు డిమాండ్ చేశారు. మంగళవారం చెన్నారావుపేట తహసిల్దార్ కార్యాలయం ముందు నిరుపేదలతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీకి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. గత రెండు సంవత్సరాలుగా పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని కానీ ఈ స్థలాన్ని కాజేయడం కోసం ప్రైవేట్ వ్యక్తులు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడంతో ఖానాపురం మండలం రంగాపురం గ్రామానికి చెందిన అజయ్ అనే వ్యక్తి గుడిసెలను కూల్చివేసి నిప్పం టించాడని ఇది చాలా దుర్మార్గమైన విషయం అన్నారు. ఇట్టి విషయాన్ని చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడానికి పోతే పోలీసులు ఫిర్యాదు స్వీకరించక పోవడం మరి దారుణం అన్నారు. కావున ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి పేదల పై దాడి చేసిన అజయ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు పేదలకు రక్షణ కల్పించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నెక్కొండ ఏరియా కార్యదర్శి నమిండ్ల స్వామి, ఏరియా కమిటీ సభ్యులు పరికి మధుకర్, ఏరియా కమిటీ సభ్యులు మొగులోజు శారద, గుడిసె వాసుల నాయకులు మాదారపు శ్రీనివాసు, మాదారపు నరసయ్య, పాలకుర్తి వెంకన్న, కాట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు పీకి పందిరేస్తున్న కోతులు

### రంగసాయిపేటలో కోతుల బెడద

### మున్సిపల్ అధికారులు పట్టించుకోవాలని వేడుకుంటున్న ప్రజలు





**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 28 (జనం సాక్షి)** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42 వ డివిజన్ రంగసాయపేట ప్రాంతంలో కోతుల బెడద తట్టుకోలేక ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్న పరిస్థితి ఏర్పడుతుంది.ప్రధానంగా వందలాది కోతులు గుంపులు గుంపులుగా వస్తూ రహదారుల మధ్యలో ఉండడమే కాకుండా ఇండ్లలోకి చొరబడి వివిధ రకాల వంట పాత్రలను ఎత్తుకపోవడమే కాకుండా చిందరవందర చేస్తూ చికాకు కలిగిస్తున్నాయి.అంతేకాకుండా పూల చెట్లను వాటి మొగ్గలను, పండ్ల చెట్లను కాయలను పిందెలను కూడా కొరికిపారేస్తూ ఆగమాగం చేస్తున్నాయి. కేబుల్ వైర్లతో వేలాడుతూ అవి తెగేదాకా పరేషాన్ చేస్తున్నాయి.అదే విధంగా రహదారుల వెంట పాఠశాలలకు వెళ్లే పిల్లలను వెంబడిస్తూ బెదిరించడం కనిపిస్తుంది. గతంలో కోతులు వెంబడించి పిల్లలను పెద్దలను వృద్ధులను కొరికిన సంఘటనలు చాలా ఉన్నాయి. కోతుల బారి నుండి తమను కాపాడాలని పలుమార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించిన సరిగా పట్టించుకోకపోవడం వల్ల తాము బయటికి రావాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అని రంగసాయిపేట తో పాటు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కోతల బాధ నుండి తమకు విముక్తి కలిగించాలని సంబంధిత అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలి

### రైతు సంఘం నాయకుడు కిషన్ రావు డిమాండ్



**నడికూడ, అక్టోబర్ 28 (జనం సాక్షి):**పత్తి పంటను కిసాన్ కపాస్ ఆప్ తో సంబంధం లేకుండా సిసిఐ నేరుగా కొను గోలు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో పత్తి అమ్మకాల కోసం ప్రవేశపెట్టిన కిసాన్ కాపాస్ యాప్ ఆన్లైన్ విధానం ద్వారా రైతులు చాలామందికి స్మార్ట్ఫోన్లు లేకపోవడం, కొంతమందికి యాప్ పనిచేయకపోవడం, బుకింగ్ మెసేజ్ రాకపోవడం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వర్షాలు, తెగుళ్ల వల్ల ఇప్పటికే పత్తి రైతులు నష్టపోయారని, ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల పత్తి రంగు మారిందనే సాకుతో ప్రైవేట్ వ్యాపారులు రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. కాబట్టి సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తికి కనీస మద్దతు ధర 10,000 రూపాయలు చెల్లించాలని, రైతు తన సమయం, సౌకర్యానికి అనుగుణంగా కొనుగోలు చేపట్టాలని, అందుకు అనుగుణంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కిషన్ రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పాట్ బుకింగ్ విధానాన్ని రద్దుచేసి నేరుగా రైతు సీసీఐ కొనుగోలు కేంద్రానికి వెళ్లి పత్తి పంటను అమ్ముకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు

# ఎంజెపి పెద్దాపూర్ బాలికల పాఠశాలను అకస్మాత్తుగా తనిఖీ చేసిన కలెక్టర్







**ఆత్మకూరు, అక్టోబర్ 28 (జనం సాక్షి):**మంగళవారం మహాత్మా జ్యోతి బా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా వైస్ ప్రిన్సిపాల్ చంద్రకళ ను పాఠశాలకు సంబంధించిన పలు విషయాలు విద్యార్థుల సంఖ్య,విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత విషయాలు అడిగి తెలుసుకున్నారు డి. వి. కవితా రాణి ని రైస్ రూమ్, వంట సరుకులు గదిని పరిశీలించి పలు విషయాలు అడిగారు.వంటగది, భోజన శాల వాటిని పరిశీలించారు. తదుపరి క్లాస్ రూమ్ లకు వెళ్ళి విద్యార్థులతో ముచ్చటించారు. ముఖ్యంగా ఐదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. కంప్లైంట్ బాక్స్ ను పరిశీలించారు.ఈ తనిఖీలో భాగంగా హన్మకొండ డి సి ఓ వెంకట ప్రసాద్,ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి ఆర్ సి ఓ రాజ్ కుమార్ లు ఉన్నారు.

## తాడిచర్ల యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

### మండల యూత్ అధ్యక్షులు గడ్డం క్రాంతి



**మల్హార్,అక్టోబర్ 28(జనంసాక్షి)**మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి ఆధ్వర్యంలో తాడిచర్ల నూతన యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటి ఎన్నిక మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షులు చీమల సందీప్ సూచనల మేరకు ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. తాడిచర్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఇందారపు రాకేష్, ఉపాధ్యక్షులు రావుల రాకేష్, ప్రధాన కార్యదర్శి బొంతల అశోక్,కార్యదర్శి తాండ్ర వంశీ, కోశాధికారి బొబ్బిలి రాము, అధికార ప్రతినిధి ఇందారపు రంజిత్, ప్రచార కమిటీ కన్వీనర్ గుగ్గిళ్ల రాజ్ కుమార్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు మల్క ప్రకాష్ రావు, వొన్న తిరుపతి రావు, మాజీ సర్పంచ్ అశోక్ రావు, జిల్లా జనరల్ సెక్రటరీ మండల రాహుల్, గ్రామ శాఖ అధ్యక్షులు కేసారపు చంద్రయ్య, మాజీ ఉప సర్పంచ్ ఇందారపు చంద్రయ్య, నాయకులు ఇందారపు ప్రభాకర్, బొబ్బిలి రాజు, అర్ని ఉదయ్, రావుల ఆంజనేయులు,తిర్రి సమ్మయ్య, కుంట సదానందం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్



**నస్పూర్(జనంసాక్షి):** నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు,వంటశాల,రిజిస్టర్లు,మధ్యాహ్న భోజనం నాణ్యత,విద్యాలయం పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.విద్యారంగాన్ని బలోపేతం చేస్తు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు.విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని,తరగతిలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు,విద్య బోధన నాణ్యత పై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ పోలీస్ స్టేషన్ ఓపెన్ హౌస్ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు

**నెక్కొండ, అక్టోబర్ 28 (జనం సాక్షి )** నెక్కొండ మండల కేంద్రంలోని పోలీసు అమరవీరుల వారోత్సవాలలో నెక్కొండ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగినది, విద్యోదయ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు ,వారికి పోలీస్ స్టేషన్ లో కార్యక్రమాలు ఏ విధంగా జరుగుతాయి, పిటీషన్ ఎక్కడ ఇవ్వాలి, ఇన్చార్జి రూమ్ ఎలా ఉంటుంది, రైటర్స్ రూమ్ ఎలా ఉంటుంది, ఎస్సై చాంబర్ ఎలా ఉంటుంది. పోలీస్ స్టేషన్ యొక్క విధులు, డైల్ 100 చేస్తే ఏ విధంగా పోలీస్ వ్యవస్థ పని చేస్తుందో విద్యార్థులకి తెలియపరిచారు. సైబర్ క్రైమ్స్ ఏ విధంగా రిపోర్టు అవుతాయి, షి టీమ్స్ పోలీసులు ఏ విధంగా పాల్పంచు కుంటారో వాటి గురించి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ ఎస్సై మహేందర్ పోలీస్ సిబ్బంది విద్యోదయ హై స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తాం



**రాయపర్తి,అక్టోబర్ 28(జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్ర రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు.రాయపర్తి మండలంలోని రాగన్న గూడెం,గణేష్ కుంట తండా,మహబూబ్ నగర్,బంధన్ పల్లి,కొత్తూరు,ఏకే తండ,సూర్యతండ,పెర్కవేడు, కొండాపురం, ఊకల్,గట్టికల్, పానిష్ తండా గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతల ఆర్థిక అభివృద్ధియే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు.కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తడవకుండా సరిపడే టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతులు ప్రభుత్వం ఎర్పాటు చేసిన కేంద్రాలలోనే దాన్యం అమ్ముకోవాలని దళారుల వద్దకు వెళ్లి రైతులు నష్టపోవద్దన్నారు.గ్రేడ్ ఎ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2389లు,గ్రేడ్ 2 రకానికి రూ.2369 మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహకులు చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో డీపీఎం దాసు,ఏపీఎం రవీందర్,బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్,మండల ముఖ్య నాయకులు పెండ్లి మహేందర్ రెడ్డి,మాచర్ల ప్రభాకర్,గోవర్ధన్ రేడ్డి,సుదర్శన్ రేడ్డి,చెవ్వ కాశినాథం,ఇల్లందుల భగావాన్,నాగేశ్వరావు,పరమేష్,మండల పార్టీ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## పిఆర్టియు(టిఎస్)మానుకోటజిల్లా కార్యదర్శిగా తీగల శ్రీనివాస్

### జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి



**గూడూరు,అక్టోబర్28( జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం భూపతిపేట ఎంపి యుపిఎస్ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న తీగల శ్రీనివాస్ ను పిఆర్టియు(టిఎస్) మానుకోట జిల్లా కార్యదర్శి గా నియమించినట్లు అసంఘం జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి తెలిపారు మహబూబాబాద్ పట్టణంలో నిర్వహించిన పిఆర్టియు(టి ఎస్)మహబూబాబాద్ జిల్లా సర్వసభ్య సమావేశంలో తీగల శ్రీనివాస్ ను మహబూబాబాద్ పిఆర్టియు టిఎస్ జిల్లా కార్యవర్గంలోకి ఎన్నిక చేసినట్లు జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి చాగర్లమూడి శ్రీధర్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సతీష్ రెడ్డి మాట్లాడుతూ తీగల శ్రీనివాస్ పిఆర్టియు సంఘ నియమావళి ప్రకారం నడుచుకుంటూ,సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, ఉపాధ్యాయులకు నిత్యం అందుబాటులో ఉంటూ, ఉపాధ్యాయుల సమస్యల సాధనలో ముందున్నారని, ఇదే కృషిని,నిబద్ధతను భవిష్యత్తులో కూడా కొనసాగించాలని సూచిం చారు. తీగల శ్రీనివాస్ మాట్లాడుతూ.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు ధన్యవాదాలు తెలియజశారు. అదేవిధంగా వారు సూచించిన విధంగా వారి మార్గదర్శకత్వంలో నడుచుకుంటానని సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.ఈసందర్బంగా పిఆర్టియుటిఎస్ గూడూరు మండల అధ్యక్షులు సోనబోయిన రవిచంద్ర, మండల ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు,భూపతి పేట ప్రధానోపాధ్యాయులు డాక్టర్. సిహెచ్ కృష్ణమూర్తి, పాఠశాల ఉపాధ్యాయ బృందం,రాష్ట్ర బాధ్యులు లక్ష పతి,చింత బాలయ్య,పి. విజయ్ కుమార్,జిల్లా బాధ్యులు తోగరు కమలాకర్ రెడ్డి,మనుగొండ రమేష్,నీలం రమేష్,మండల బాధ్యులు మంచోజు మనోహర్, తదితరులు అభినందనలు తెలియజేశారు.

## మొక్కజొన్న రైతుల ఆందోళన

## కొనుగోలు కేంద్రంలో తూకం వేయడం లేదని ఆవేదన



**ఖానాపూర్ అక్టోబర్ 28 (జనం సాక్షి)**నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మార్కెఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రాథమిక సహకార సంఘం ఖానాపూర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కొనుగోలు కేంద్రం ప్రారంభించడం నిర్వహించడం బాగానే ఉన్నప్పటికీ కొనుగోలు కేంద్రంలో మొక్కజొన్నలు కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం సాయంత్రం కడెం మండలంలోని ఆలంపల్లి గ్రామానికి చెందిన రైతులు మొక్కజొన్నలు ప్రత్యేక వాహనాల్లో కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చారు. కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు మాచర్ పరిశీలించి ఉదయాన్నే తూకం వేస్తామని చెప్పడంతో వారు అక్కడే బస చేశారు. మంగళవారం ఉదయం తూకం ఎప్పుడు వేస్తారని నిర్వాహకులను రైతులు ప్రశ్నించగా హమాలీలు అందుబాటులో లేరు తూకం వేయడం కుదరదని చేతులెత్తేయడంతో రైతులు చేసేది ఏమీ లేక ఆందోళనకు దిగారు. అదే సమయంలో వర్షం కురియడంతో ప్రత్యేక వాహనాల్లో తెచ్చిన తమ మొక్కజొన్నలను 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న తర్లపాడు పెట్రోల్ బంక్ లో తీసుకువెళ్లి పెట్టారు. ట్రాక్టర్లు, బులెరోలలో తీసుకువచ్చిన మొక్కజొన్నను వారు తిరిగి తీసుకు వెళ్లే ప్రసక్తే లేదని ఆందోళనకు దిగారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రం నిర్వాహకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ తమ మొక్కజొన్నలు కొనుగోలు చేస్తామని అంటేనే కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చామని ఆవేదనతో చెప్పారు. ఇప్పటికైనా కొనుగోలు కేంద్రం వారు స్పందించి వెంటనే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కాగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఖానాపూర్ శాఖ సీఈవో ఆశన్నను ఈ విషయమై వివరణ కోరగా గన్ని సంచులు అందుబాటులో లేవని గన్ని సంచులు లేని కారణంగా మొక్కజొన్నలు కొనుగోలు చేయడం కుదరదని ఇది గత కొంతకాలంగా ఇలాగే కొనసాగుతున్న వైనం అని మామూలుగా సమాధానం ఇవ్వడం కోస మెరుపు.

## బత్తిని వాణికి సోషల్ వర్క్‌లో పీహెచ్డీ అవార్డు



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 28 (జనంసాక్షి) :** సోషల్ వర్క్ విభాగానికి చెందిన రీసెర్చ్ స్కాలర్ బత్తినీ వాణి సోషల్ వర్క్‌లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్‌డి) డిగ్రీకి అర్హత సాధించినట్లు కాకతీయ విశ్వవిద్యాలయ పరీక్షల కంట్రోలర్ కార్యాలయం ప్రకటించింది. "తెలంగాణ రాష్ట్ర ఐటీడీఏలోని ఏటూరునాగారంలో కోయ తెగ మహిళలలో ఆరోగ్యాన్ని కోరుకునే ప్రవర్తన – ఒక అధ్యయనం" అనే ఆమె డాక్టరల్ థీసిస్ ఏటూరునాగారం ప్రాంతంలోని కోయ గిరిజన మహిళల ఆరోగ్య సంరక్షణ విధానాలు , ప్రవర్తనా అంశాలను అన్వేషిస్తుంది. వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయంలోని సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విసి ప్రొఫెసర్ టి. రమేష్ (రిటైర్డ్) పర్యవేక్షణలో ఈ పరిశోధన జరిగింది.వాణి పిహెచ్‌డి అర్హతలను విజయవంతంగా పూర్తి చేసినట్లు పరీక్షల కంట్రోలర్ అధికారికంగా ప్రకటిస్తూ ప్రెస్ నోట్ విడుదల చేశారు. నోటిఫికేషన్ కాపీలను రిజిస్ట్రార్, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ , యూనివర్సిటీ న్యూస్ ,ఇతర సంబంధిత అధికారులకు రికార్డు మరియు ప్రచురణ కోసం పంపారు.ఈ విజ యం కాకతీయవిశ్వవిద్యాలయం విద్యా నైపుణ్యం మరియు సామాజిక పరిశోధనలకు, ముఖ్యంగా గిరిజన , సమాజ సంక్షేమ రంగంలో నిరంతర సహకారాన్ని హైలైట్ చేస్తుంది.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



**నడికూడ, అక్టోబర్ 28 (జనంసాక్షి):** నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు స్కూల్ కాంప్లెక్స్ రాయపర్తి ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాలస్వామి స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల స్వామి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా చదివి ఉన్నత స్థానంలో నిలవాలని గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తేవాలని అన్నారు.అంతే కాకుండా ఇదే పాఠశాలలో పనిచేస్తున్న దేవా ఉపాధ్యాయులు విద్యార్థులకు 3000 రూపాయల విలువ గల స్టడీమెటీరియల్ ఇవ్వడం చాలా అభినందనీయమని అంటూ ఉపాధ్యాయున్నీ అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ గురుకుల పాఠశాల 2026 ఎంపిక కొరకు చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో దీర్ఘకాలిక శిక్షణ ఇస్తున్న తరుణంలో విద్యార్థులకు సౌలభ్యం కోసం స్టడీ మెటీరియల్ ను అందజేసిన సహచర ఉపాధ్యాయులు దేవా ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కంచరాజు కుమార్, పుల్లూరి రామకృష్ణ, శరత్ గౌడ్ పాల్గొన్నారు.

## కెవికె ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి సందర్శించిన శాస్త్రవేత్తల బృందం

**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 28 (జనంసాక్షి) :** కృషి విజ్ఞాన కేంద్ర మమునూరు శాస్త్రవేత్తల బృందం కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. బిందు మాధురి ఆధ్వర్యంలో మంగళవారం రాయపర్తి మండలంలోని జయరాం తండా, సన్నూరు, బాల నాయక్ తండా గ్రామాలలో వివిధ పంటలలో క్షేత్ర స్థాయిలో సందర్శనలు చేశారు. ఈ సందర్శనలో భాగంగా డా. రాజు సస్య రక్షణ శాస్త్రవేత్త మిరప పంటలో వేరు కుళ్ళు, కొమ్మ కుళ్ళు బూడిద తెగులు ఆనవాళ్ళు గుర్తించారు. కొమ్మ కుళ్ళు, ఎండు మరియు బూడిద తెగుళ్ల నివారణకు అజాక్సిస్ట్రోబిన్ ర డిఫెంకనజోల్ 1 మీ. లీ. లేదా టెబుకొనజోల్ ర ట్రై ఫ్లాక్సీస్ట్రోబిన్ 0.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. తెల్ల నల్లి నివారణకు స్పిరోమెసిఫెన్ 1 మీ.లీ. లేదా మిల్బిమెక్టిన్ 0.65 మీ.లి. ఫెన్ ఫెరాక్సిమేట్ 1.2 మీ. లీ. కలిపి పిచికారి చేయాలి. సందర్శనలో భాగంగా గిరిజన ఉప ప్రణాళికలో రైతులకు పంపిణీ చేసిన మేకలను డాక్టర్ బిందు మాధురి మరియు డాక్టర్ సాయి కిరణ్ సందర్శించడం జరిగినది. మేకల యొక్క ఆరోగ్య పరిస్థితిని పరిశీలించడం జరిగినది. మేకలు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా రెండు మేక పిల్లల కూడా జన్మనివ్వడం జరిగినది. మేక పిల్లల పెంపకంలో తీసుకోవలసిన మెలకువలు రైతులకు సూచించడం జరిగినది. అదేవిధంగా మేకలకు నట్టల మందులు ,బలం మందులు రైతులకు ఇవ్వడం జరిగినది.



## ఫోటో గ్రాఫర్స్ కుటుంబాలకు భరోసా



**పరకాల, అక్టోబర్ 28 (జనంసాక్షి):** పరకాల మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ శాశ్వత సభ్యులు రాధాకృష్ణ, శ్రీకాంత్‌లు ఇటీవల మరణించగా రాష్ట్ర అసోసియేషన్ మంగళవారం రోజున వారి కుటుంబాలకు కుటుంబ ఆర్థిక భరోసాను అందించారు. రాష్ట్ర అసోసియేషన్ ప్రవేశపెట్టిన పది రూపాయల కుటుంబ భరోసా స్కీమ్ లో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గాదె లింగమూర్తి చేతుల మీదుగా లక్ష డెబ్బై వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం లో పరకాల మండల అధ్యక్షులు, ఫోటో, వీడియో గ్రాఫర్స్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత గాలికుంటు

### వ్యాధి నిరోధక టీకాలు



**నెరడిగొండ అక్టోబర్ 28 (జనంసాక్షి):** పశుపోషకులు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశువైద్యాధికారి డాక్టర్ రాథోడ్ జీవన్ అన్నారు. మంగళవారం రోజున మండలంలోని వాగ్దరి గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రాథోడ్ జీవన్ మాట్లాడుతూ పశు పోషకులు పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలని,ఈ వ్యాధి పాల ఉత్పత్తిని తగ్గించి బలహీనపరుస్తుంది,ఈ గాలికుంటు వ్యాధిని నివారించడానికి టీకాలు వేయించాలని పేర్కొన్నారు.

## కాగజ్ నగర్ ఎంపీడీవోగా ఉజ్వల్ కుమార్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 28 (జనంసాక్షి) :**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ ఎంపీడీవోగా ఉజ్వల్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన సోమవారం మండల ప్రజా పరిషత్ అధికారిగా బాధ్యతలు స్వీకరించగా పలువురు ఎంపీడీవోను సన్మానించారు. ఉజ్వల్ కుమార్ గ్రూప్1 పరీక్ష రాసి ఎంపీడీ ఓ గా ఉద్యోగం సాధించారు. బిజెపి మండల అధ్యక్షులు పుల్ల అశోక్ ఆధ్వర్యంలో మండల బిజెపి నాయకులు కార్యకర్తలు ఎంపీడీవో ఉజ్వల్ కుమార్ ను సాదరంగా సన్మానించారు. ఉజ్వల్ కుమార్ మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణానికి చెందిన వ్యక్తి. ఇక్కడ ఇన్చార్జ్ ఎంపీడీవో గా వాసు( రెబ్బన మండల సూపరిండెంట్ ) సుమారు 15 రోజులపాటు పనిచేశారు. ఎంపీడీవోను సన్మానించిన వారిలో బిజెపి నాయకులు చనుకపురి గణపతి, దోతుల శ్రీనివాస్, బిమన్కర్ బాబురావు తదితరులున్నారు.

## ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 28 (జనంసాక్షి) :** చిల్పూర్ మండలకేంద్రంలో చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం పుర స్కరించుకొని కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి అష్టదళ పాద పద్మారాధ న పూజ బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు– కిరణ్మయి దంపతులు 516 రూపాయలు చెల్లించి అష్ట దళ పాద పద్మారాధన సేవలో పాల్గొని పూజ జరిపిం చుకున్నారు. వివిధ గ్రామాల నుండి,పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శిం చుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, జూనియర్ అసిస్టెంట్ కే మోహన్, ప్రధాన అర్చకుడు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, రికార్డు అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, కృష్ణ ఆలయ ధర్మకర్తల మండలిసభ్యులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సైకిల్ ర్యాలీ

### సిఐ గట్ల మహేందర్ రెడ్డి



**మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 28 (జనంసాక్షి):** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం సైకిల్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీకి విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై దేశభక్తి నినాదాలతో మార్మోగించారు. ఈ సందర్భంగా టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి, రూరల్ సిఐ సర్వయ్య, టౌన్, రూరల్, కురవి పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, సిబ్బంది పాల్గొని, పోలీసు అమరవీరుల త్యాగాలకు నివాళులర్పించారు. అమరవీరుల త్యాగాలే నేడు మనకు సురక్షిత సమాజాన్ని అందించాయి. ఆ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ హృదయంలో దాచుకోవాలి, అని టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. పోలీసులు ప్రజల్లో శాంతి–భద్రత, సామాజిక బాధ్యత, దేశభక్తి పట్ల అవగాహన కల్పించేలా ర్యాలీ నిర్వహించారని అధికారులు తెలిపారు. మహబూబాబాద్ పట్టణంలో జరిగిన పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవ సైకిల్ ర్యాలీలో వివిధ మండలాల ఎస్ఐలు పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి,అక్టోబర్ 28 (జనంసాక్షి):** మండలంలోని ఉకల్ గ్రామానికి చెందిన పాల సుభద్ర ఇటీవల మరణించగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శి ంచి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పరిధి ఇంచార్జి ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,రాయపర్తి మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగారెడ్డి,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్,కోలా సంపత్ మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి,చందు రామ్,ఉబ్బని సింహాద్రి,చందు లక్ష్మణ్,ఎండీ యకూబ్,స్థానిక నాయకులు కుందూరు యాదగిరి రెడ్డి,కృష్ణమూర్తి,బొద్దు రంగయ్య,సదా శ్రీనివాస్,బైరు యాకయ్య,పోలేపక బిక్షపతి,డికొండ దేవేందర్,గౌని అఖిల్,పార్టీ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

## విజిలెన్స్ అవగాహన వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**నిర్మల్ రూరల్, అక్టోబర్ 28(జనంసాక్షి) :** జిల్లా విజిలెన్స్ అవగాహన వారోత్స వాలకు సంబంధించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళ వారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ నుంచి నవంబర్2వ తేదీ వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ వారోత్సవాల్లో భాగంగా విజిలెన్స్ ప్రాముఖ్యతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ గోడప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో విజిలెన్స్ ఇన్స్ పెక్టర్ రవీందర్ సంతోషం,అసిస్టెంట్ జియాలజిస్ట్ వెంకట్ రెడ్డి లు పాల్గొన్నారు.

## ఎంజీఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ కిషోర్ పై వేటు

- కొత్త ఇంచార్జి సూపర్ ఇంటెండెంట్గా డాక్టర్ హరీష్ చంద్ర రెడ్డి నియామకం

**వరంగల్ ఎంజీఎం, అక్టోబర్ 28 (జనంసాక్షి):** వరంగల్ ఎంజీఎంలో జరుగు తున్న వరుస ఘటనలపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నరసింహ ప్రస్తుత సూపరిటెండెంట్ కిషోర్ పై వేటు విధిస్తూ, హాస్పిటల్ ఇన్చార్జి సూపరిటెండెంట్ గా డాక్టర్ హరీష్ చంద్రారెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం ఇద్దరు చిన్నారులకు ఒకే సిలిండర్ పెట్టిన ఘటనతో పాటు, ఇటీవల ఎంజీఎంలో జరుగుతున్న వరుస ఘటనలపై సీరియస్ అయిన మంత్రి ఎంజీఎంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది మరియు డాక్టర్లపై కఠిన చర్యలకు ఆదేశించారు.అలాగే ప్రతివారం ఎంజీఎంలో సిబ్బంది మరియు అధికారుల పనితీరుపై నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికైనా ఎంజీఎంలోని వైద్యులు సిబ్బంది తీరు మారుతుందా లేదా చూడాల్సి ఉంది.

## నవంబర్ 5 నుంచి త్రికుటేశ్వర ఆలయ మహోత్సవాలు



**భీమదేవరపల్లి అక్టోబర్ 28 (జనంసాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముత్తారం గ్రామంలో ఉన్న పురాతన కాకతీయుల యుగానికి చెం దిన శ్రీ త్రికుటేశ్వర ఆలయంలో నవంబర్ 5,6,7 తేదీలలో భవ్యమైన మహోత్స వాలు జరగనున్నాయి.ఈ సందర్భంగా ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ,శ్రీ విఘ్ణ మూర్తి, నవగ్రహ విగ్రహాలు,శ్రీ సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించనున్నారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో మహో త్సవాల పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యాయ వ్యవస్థ, చట్టాలపై అవగాహన అవసరం

**బోథ్, అక్టోబర్ 28 (జనంసాక్షి):** న్యాయ వ్యవస్థ చట్టాలపై అవగాహన ఎంతగానో అవసరం ఉందని వాగ్దేవి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అన్నారు.మంగళవారం మండలంలోని బాబేరాతండా గ్రామంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చట్టా లపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.న్యాయ వ్యవస్థపై అవగాహన ఉన్నపుడే ప్రజలు సరైన రక్షణ పొందవచ్చేనే భావన కలుగుతుంది తెలిపారు.ప్రోగ్రామ్ అధికారి బోనగిరి కార్తీక్,సతీష్,నరేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కడియం నాయకత్వంలో చాగల్ అన్ని విధాలా అభివృద్ధి



**స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 28 (జనంసాక్షి) :** మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య నాయ కత్వంలో చాగల్ అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ జిల్లానాయకుడు,మాజీసర్పంచ్ పోగుల సారంగపాణి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా గ్రామఇంచార్జ్,కడియం యువసేన గ్రామ అధ్యక్షుడు భాస్కుల సమ్మయ్య అన్నారు. చాగల్ లో ఫ్లైఓవర్ ఫుట్ పాత్ బ్రిడ్జి పనులు సంబం ధిత అధికారులు మంగళవారం బస్టాండ్ వద్ద ప్రారంభించారు.ఈ సంద ర్భంగా పోగుల సారంగపాణి, భాస్కుల సమ్మయ్య మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లు గ్రామంలో నేషనల్ హైవే మీదుగా గ్రామ ప్రజలు రోడ్ దాటడం వలన ప్రమాదాలు జరుగుతు న్నాయని ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఒక ఫ్లైఓవర్ ఫుట్ పాత్ బ్రిడ్జి కావాలని అడగ డం జరిగిందని తెలిపారు.వెంటనే స్పందించి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య నిధుల నుండి ఫ్లైఓవర్ ఫుట్ పాత్ బ్రిడ్జి మంజూరు చేయించారని అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య కి గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక కృత జ్ఞతలు తెలిపారు. చాగల్లు గ్రామానికి కులాల వారిగా కమ్యూనిటీ హాల్ ఇచ్చారని,సిసి రోడ్లు ఇచ్చారని, మున్సిపాలిటీ నిధులను నుండి 4 కోట్లు మంజూరు ఇచ్చినారని,త్వరలో ఎన్ హెచ్ హైవేనుండి కమ్మరిపేట వరకు ఒక కోటి రూపాయలతో సిసి రోడ్లు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు మాదిరెడ్డి రాఘవరెడ్డి, అయిలపాక శ్రీనివాస్, చేపూరి ప్రభాకర్, ఆకుల నాగరాజ్, బుగులయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిని సకాలంలో గుర్తించి చికిత్స చేయాలి


- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చల్లా మధుసూదన్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** క్షయ వ్యాధిని సకాలంలో గుర్తించి రోగులకు చికిత్స చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చల్లా మధుసూదన్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చల్లా మధుసూదన్ అధ్యక్షత న మంగళవారం జిల్లాలోని అన్ని సబ్ సెంటర్ పరిధిలో గల ఎంఎల్ హెచ్ పి డాక్టర్లకు జాతి ఆరోగ్య కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించారు. ఈ రివ్యూ లో నాన్ కమ్యూనికేబుల్ డిసీజ్ (అసంక్రమికవ్యాధుల) స్క్రీనింగ్, ఫాలో అప్ తక్కువ చేసిన వారిని త్వరగా తక్కువ చేసిన వారిని త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. సాంక్రమిక వ్యాధి అయిన క్షయ మీ పరిధిలో టార్గెట్ ప్రకా రం క్వాలిటీ శాంపుల్ కలెక్ట్ చేసి సకాలంలో రోగులను గుర్తించి చికిత్స చేయాలని ఆదేశించారు. అలాగే మాతా శిశ్యుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా గర్భిణీ స్త్రీని 12 వారాల లోపు గుర్తించి నమోదు చేసి షెడ్యూల్ ప్రకారం పరీక్షలు చేయించాలని చెప్పారు. జిల్లాలోని పలిమెల, మహా ముత్తారం మండలాల్లో ట్రైబల్ పాపులేషన్ ఎక్కువ ఉన్నందున ఈ మండ లాలలో ఆది కర్మయోగి అనే కార్యక్రమానికి అందరూ ఎమ్ ఎల్ హెచ్ పి డాక్టర్లు సహకరించి వైద్య ఆరోగ్యశాఖ తరపున అందరి రోగులకు చికిత్స చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ ప్రమోద్ కుమార్, డాక్టర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంట కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు ప్రారంభం

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ బ్యూరో,అక్టోబర్ 28(జనంసాక్షి):** జిల్లాలో పత్తి పంట కొనుగోలు కేంద్రా లను త్వరితగతిన ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికా రులను ఆదేశించారు.మంగళవారం క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖా ధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ,రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోళ్లు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.సిసిఐ (సీసీఐ)సంస్థ సమయానికి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల నుండి పత్తి పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు.ఆన్లైన్ స్లాట్ బుకింగ్ సౌకర్యం కోసం అందుబాటులోకి తీసుకువచ్చిన కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు పత్తి అమ్మకానికి సంబంధించిన స్లాట్లను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. యాప్ వినియోగంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిం చేందుకు కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.రైతు వేదికల ద్వారా, గ్రామాల్లో ఏవోలు, ఏఈవోలు రైతులకు కపాస్ కిసాన్ యాప్ విని యోగం గురించి స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని ఆదేశించారు.రైతులు తేమ శాతం కారణంగా నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,వారి పంటకు ఖచ్చితంగా మద్దతు ధర అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) కిషోర్ కుమార్,కాటన్ పర్చేసింగ్ ఆఫీసర్స్ ఓం బాబ్లే, ఈరన్నతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ రూరల్, అక్టోబర్ 28 (జనంసాక్షి):** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉ పఎన్నికల్లో భాగంగా బీజేఎల్పీ నేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని శ్రీనగర్ కాలనీలో గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కమలం పువ్వు గుర్తుపై ఓటువేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిలంకల దీపక్ రెడ్డి ని గెలిపించాలని కోరారు.ఈ రాష్ట్రంలో కాం గ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అలవికాని బూటకపు హామీలు ఇచ్చి గద్దెనెక్కి 2 సంవత్సరాలు గడుస్తున్నా, హామీల అమలులో వైఫల్యం చెందారని మండిపడ్డారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి పెరిగి పోయాయని, ప్రభుత్వానికి అవినీతి మీద ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమం పట్ల లేదని ఎద్దేవా చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనేక విప్ల వాత్మక నిర్ణయాలు తీసుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథంలో నిలుపు తూ,మోదీ నాయకత్వంలో ప్రపంచంలో ఒక బలమైన ఆర్థిక శక్తిగా ఏర్పడిందని అన్నారు.బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపిస్తే బీజేపీ తరపున మరో ప్రజా గొంతుకగా మాకు బలం చేకూరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రైవేటు ఆసుపత్రుల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని యోధా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మేధా హాస్పిటల్, సంజీవని ఈఎన్టి హాస్పిటల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి గదులను పరిశీలించారు. ఆక్సిజన్ తో కూడిన పడక గదులను తనిఖీ చేశారు. ఆసుపత్రిలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టివ్ ప్రకారంగా అన్ని వివరాలను బోర్డుపైన నమోదు చేశారా లేదా అని వివరాలను పరిశీలించారు. ప్రతి ఆసుపత్రిలో వైద్యులతో పాటు వైద్య సిబ్బంది వివరాలను బోర్డుపై ఉండే విధంగా చూడాలన్నారు. జిల్లా కేంద్రంలోని అన్ని ఆసుపత్రులు గైడెన్స్ ప్రకారంగా ఉండాలన్నారు. జిల్లాలో ఏ ఆసుపత్రి గాని రిజిస్టర్ లేకుండా పని చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు వాటికి అయ్యే ఫీజుల వివరాలను కూడా నమోదు చేయాలన్నారు. రోగుల కోసం స్ట్రెచర్లు, వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలని ఆసుపత్రి నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలను తీసుకువెళ్లడానికి చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి నిర్వాహకులను ఆదేశించారు. ఆస్పత్రి ఫార్మసీ ఎవరి పేరు మీద ఉందో ఫార్మసీలో వారు మాత్రమే ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలను సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ప్రత్యేకంగా రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అన్ని విభాగాల్లో సిబ్బందికి శిక్షణ ఇప్పించాలని ఫైర్ సర్వీస్ లలో భాగంగా వైద్యులకు వైద్య సిబ్బంది సెక్యూరిటీ ట్రైనింగ్ ఇవ్వాలని తెలియజేశారు. ఆసుపత్రులలో సేవలు అందిస్తున్నటువంటి డాక్టర్ల పేర్లు మాత్రమే డిస్ప్లేలో ఉండాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీదేవి, డెమో శ్రీదేవి పాల్గొన్నారు.

## చౌదరి అయాన్ష్ పటేల్ పుట్టినరోజు సందర్భంగా సాయి భోజన్



**బెల్లంపల్లి, అక్టోబర్ 28, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు రాజశేఖర్ భాగ్యలక్ష్మి కుమారుడు చౌదరి అయాన్ష్ పటేల్ పుట్టినరోజు సందర్భంగా గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ – రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం, అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ – రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతురాజుల తిరుపతి, ఆరెల్లి కుమార్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని తెలిపారు.

## విద్యార్థులల్లో సృజనాత్మకతను పెంపొందించాలి

### డీఈవో సిద్ధార్థ రెడ్డి



**మంగపేట అక్టోబర్ 28(జనంసాక్షి)**ప్రభుత్వ పాఠశాలలో అమలు జరుగుతున్న విద్యా కార్యక్రమాల గురించి పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి తెలియజేస్తూ విద్యార్థుల హాజరు నమోదును పెంచే విధంగా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సిద్దార్థ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోనీ జెడ్పీ పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మండల పరిధిలో ఉన్న ప్రతి ఒక్క పాఠశాలల పని తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధి కొరకై వివిధ ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారని విద్యార్థుల ప్రతిభను మరింతగా పెంచే విధంగా తెలుగు, ఇంగ్లీష్, గణితం, సైన్స్ సబ్జెక్టులలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజు విధిగా వారి పరిధిలోని ఒక పాఠశాలను సందర్శించి తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ ఆప్ నందు పాఠశాల పనితీరు, ఉపాధ్యాయుల బోధన విధానం ను అప్లోడ్ చేయాలని, విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల హాజరు ను సమీక్షించాలని ఆదేశించడం జరిగింది. ఎఫ్.ఆర్.ఎస్.అప్ నందు విద్యార్థుల హాజరు 100 శాతం నమోదు అయ్యేలా ప్రధానోపాధ్యాయులు చూడాలని అలాగే ఉపాధ్యాయుల హాజరు కూడా ఆప్ నందు తప్పనిసరిగా ఉండాలని, వర్క్ అడ్జస్మెంట్ కింద ఏ పాఠశాలకు సర్దుబాటు చేశారో అట్టి పాఠశాలలో మాత్రమే ఎఫ్.ఆర్.ఎస్. ఆప్ నందు హాజరు నమోదు చేయాలని ఆదేశించడం జరిగింది. అదేవిధంగా పాఠశాల యూడైస్ లో అందరూ విద్యార్థులను నమోదు చేసి , అపార్ నమోదు ను పూర్తి చేయాలని కూడా సూచించడం జరిగింది. ప్లానింగ్ కో ఆర్డినేటర్ అర్షం రాజు , సి.ఎం.ఓ. సాంబయ్య, ఉల్లాస్ కో ఆర్డినేటర్ కృష్ణబాబు, మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక, మండల పరిధిలోని వివిధ యూనియన్ ప్రతినిధులు, పాఠశాలల ప్రధానోపాధ్యా యులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎంపీడీవోలు



**నిర్మల్ బ్యూరో,అక్టోబర్28(జనం సాక్షి)** గ్రూప్ -I పరీక్షలో అర్హత సాధించి, ఇటీవలి జిల్లాలోని నాలుగు మండలాలకు కేటాయించబడిన నలుగురు ఎంపీడీవోలు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను సోమవారం రాత్రి,వారి కుటుంబ సభ్యులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎంపీడీవో విధులు,బాధ్యతలు గురించి వివరించారు. క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న పథకాలన్నీ అర్హులైన పేదలందరికీ అందేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.కష్టపడి పని చేస్తూ,విధి నిర్వహణలో మంచి పేరు తెచ్చుకోవాలని,ఉద్యోగ జీవితంలో భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు పత్తి పంట వర్షార్పణం

**ఆత్మకూరు, అక్టోబర్ 28 (జనం సాక్షి)**ఆత్మకూరు మండలం లోని పలు గ్రామాలలో సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి పత్తి పంట నేలకొరిగింది. ఆరుగాలం కష్టించి కంటికి పాపల కాపాడుకున్న పత్తి పంట రాత్రి కురిసిన అకాల భారీ వర్షానికి నేల కొరకడంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయి. కష్టాల సాగులో నష్టాల బాట తప్పడం లేదని చేతికి అంది వచ్చే సమయంలో పంట నేలకొరిగి పంట నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామానికి చెందిన కీత రాజన్న, చిట్టి బొమ్మల రవి పత్తి పంట పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. మండలంలో పలు గ్రామాలలో పత్తి పంటపై జీవనం సాగిస్తున్న రైతులు మాట్లాడుతూ ఎకరానికి మూడు నుంచి నాలుగు క్వింటాళ్ల దిగుబడి వస్తే పెట్టుబడి ఎలా వచ్చేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు నెత్తిన మరో పిడుగు పడింది. కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకొచ్చిన కపాస్ కిసాన్ యాప్ రైతుల పాలిట శాపంగా మారింది. రైతులు పంట పండించడానికి ఎంతో కష్టపడుతారు దానిని అమ్ముకోవడానికి అంతకుమించి కష్టపడాల్సిన పరిస్థితి దాపురించింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధనలతో ఇక పత్తి రైతులు తమ పంట అమ్ముకోవాలంటే తప్పనిసరిగా స్మార్ట్ ఫోన్ ఆపరేటింగ్ నేర్చుకోవాల్సిందే. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కంపాస్ కిసాన్ అనే యాప్ తీసుకొచ్చింది. దీని ద్వారానే అమ్మకాలు జరపాలని నిబంధన పెట్టింది దీంతో ఏవోలు, ఏ ఈ ఓ లు పత్తి సాగు చేసిన రైతుల వివరాలు సేకరిస్తున్నారు. ఎన్ని ఎకరాలు సాగు చేశారు ఎక్కడ అమ్ముకోవాలనుకుంటున్నారు దగ్గర్లోని ఏ మార్కెట్ ఏ మిల్లు కు తీసుకెళ్తారని వివరాలతో పాటు పట్టాదార్ పాస్ పుస్తకం బ్యాంకు ఖాతా నెంబర్ యాప్ లో నమోదు చేయాలి లేకపోతే పండించిన పత్తిని ప్రభుత్వం కొనుగోలు చేయదని చెప్తున్నారు. 12% కంటే తక్కువ తేమా పొడుగు దూది



క్వింటాల్కు 8110, మధ్యరక ంగా ఉంటే 7100 మద్దతు ధర నిర్ణయించారు. స్లాట్ బుక్ చేసుకున్న రోజు నుంచి పంట నమోదు చేసుకున్న 20 రోజుల వరకు స్లాట్ బుక్ చేసుకుంటే వారం రోజుల వరకు అమ్ముకునే అవకాశం ఉంట ంది. రైతు ఇష్టం వచ్చిన రోజు బుక్ చేసుకుని అమ్ముకోవచ్చు . మూడుసార్లు మాత్రమే స్లాట్ బుక్ చేసుకునే అవకాశం ఉంది. 4 వ సారి అవకాశం లేదు. కౌలు వివరాలు నమోదు చేసిన పట్టాదారు ఫోన్ కు మాత్రమే ఓటీపీ వస్తుంది. ఈ నిబంధనను ఎత్తివేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఈనెల 30 న జరిగే రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

**మహదేవపూర్:అక్టోబర్ 28 (జనంసాక్షి)** ఈనేల 30 జరిగే రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం జూనియర్ కళాశాల విద్యార్థులతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఆనంతరం ఆయన మాట్లాడుతూ.మహదేవపూర్ మండలం కళాశాల విద్యార్థుల పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని రాష్ట్రంలో స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పైన చదువుకున్న విద్యార్థులు 14 లక్షల మంది పైగా ఉన్నారు. వీరికి సంబంధించి ఫిజు రియంబర్స్మెంట్ రాకపోవడం వల్ల విద్యార్థులు పై చదువులు చదువుకోవడానికి ఆటంకంగా మారిందని ఏదైతే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీని తక్షణమే మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఇంటర్ డిగ్రీ కళాశాల ఉన్నప్పటికీ ఆ మండల కేంద్రంలో హాస్టల్స్ లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే ఎస్ఎంఎస్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలి. దాంతోపాటు మండల కేంద్రంలో చదువుకునే విద్యార్థులకు వివిధ గ్రామాల నుంచి వచ్చే




విద్యార్థులకు బస్సు సౌకర్యం సకాలంలో కల్పించాలి. విద్యారంగ సమస్యలు పరిష్కరించని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు కార్యక్రమాలు పోరాటాలు నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా ఈ నెల30 వ తేదీన జరిగే రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యకులు సకినాల వికాస్ కాటారం సబ్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు సాగర్ తరుణ్ . ఎస్ఎఫ్ఐ మహాదేవపూర్ మండల కమిటీ సభ్యులు సనఅయేషా. నయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

## వాటోలి గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**బైంసా, అక్టోబర్ 28 (జనంసాక్షి):** బైంసా మండలంలోని వాటోలి గ్రామంలో గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నాలుగో రోజు శివాలయంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలతో కొనసాగింది. వాలంటీర్లు ఆలయ ప్రాంగణంలో చెత్త, మురికి తొలగించి, సుమారు 50 మొక్కలు నాటారు. కళాశాల ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య విద్యార్థుల్లో సేవాస్ఫూర్తి, పర్యావరణ చైతన్యం పెంపొందించాలని సూచించారు. నిర్మల్ జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జి. అర్చన, ప్రోగ్రాం ఆఫీసర్ ఆరె రాజు, డాక్టర్ ఓం ప్రకాష్ పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ చంద్రశేఖర్ ఆరోగ్యంపై, సాయి కుమార్ ఉద్యోగ నైపుణ్యాలపై, నిఖిల్ చంద్ర రెడ్డి వ్యక్తిత్వ వికాసంపై ప్రసంగించారు. గ్రామ ప్రజలు, అధ్యాపకులు వాలంటీర్ల సేవాస్ఫూర్తిని అభినందించారు.

## భూపాలపల్లి ఆర్టీసీ డిపోను తనిఖీ చేసిన రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి ఆర్టీసీ డిపోను మంగళవారం కరీంనగర్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలోమాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిపోలోని అన్ని విభాగాలపై సమగ్ర సమీక్ష నిర్వహించి, విలువైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. కొత్తగా ప్రవేశపెట్టిన 6300 లక్ష్యం గురించి వివరిస్తూ, 6 కేఎంపిఎల్ సాధన, 3 లక్షల టైర్ మైలేజ్, సున్నా బ్రేక్‌డౌన్‌లు, సున్నా యాక్సిడెంట్లు లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. అదనంగా మెకానిక్స్, సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించి, డిపో స్థాయిలో సమర్థవంతమైన పనుల అమలుకు చర్యలు చేపట్టాలని సూచించారు. టి20 సమావేశాలు, సిబ్బంది ఆరోగ్యం, యోగ సాధన ప్రాముఖ్యత గురించి కూడా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రస్తావించారు. సిబ్బంది ఆరోగ్యంగా, ఒత్తిడి రహితంగా పనిచేయడానికి యోగ సాధనను అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఇందు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎడపల్లి గ్రామంలో వైద్య ఆరోగ్య శిబిరం



**మహాదేవపూర్ అక్టోబర్ 28 (జనంసాక్షి):** మండలంకాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బ్రాహ్మణ పల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎడపల్లి గ్రామములోజిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ మధుసూదన్, ఎన్ సివిబిడిసి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి కాళేశ్వరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత ఆదేశాలతో ఉచిత వైద్య శిభిరం నిర్వహించి వైద్య శిభిరం లో ఇరవై ఎనిమిది మందిని పరీక్షించి, వివిధ అనారోగ్య సమస్య లకు మలేరియా,డెంగీ,డయాబెటిక్ పరీక్షలు చేసి బిపి పరక్షించి మందులు పంపిణి చేసినట్లు గ్రామములో ఇంటి ఇంటికి తిరిగి డ్రై డే నిర్వహించి సీసనల్ వ్యాదులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహనా కలిపించినట్లు డాక్టర్ హరిణి తెలిపినారు. ఈ క్యాంపు కార్యాలయంలో పి హెచ్ ఎన్ నీరజ, హెచ్ ఈ ఓ నాగరాజు, హెల్త్ సూపర్ వైజర్ సమ్ము,హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య,ఏ న్యం వెంకటమ్మ.ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాడే మోసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పెద్దవంగర అక్టోబర్ 28 (జనంసాక్షి):**మండలంలోని చిన్నావంగర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల రైతు సమావ్యయ సమితి అ ధ్యక్షుడు పాకనాటి సోమిరెడ్డి గుండెపోటుతో మరణించిన మంగళవారం ఆయన పార్థివదేహానికి మాజీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, పూల మాల వేసి నివాళులర్పించారు తరువాత అంత్యక్రియలో పాల్గొని పాడే మోశారు. వారి వెంట పాకనాటి సునీల్ రెడ్డి, చింతల భాస్కర్, ఉన్నారు.

# చిల్పూర్ ఆలయ అభివృద్ధికి ప్రతిపాదనను సిద్ధం చేయాలి

- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన పొట్లపల్లి శ్రీధర్ రావు
- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్,కమిషనర్ తో సమావేశం అయిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్ పూర్ అక్టోబర్ 28 (జనంసాక్షి) :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి 5 కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు. హైదరాబాద్ చేనేత భవన్ లోని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యా లయంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని ఆలయాల అభివృద్ధి పై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ ఐఏఎస్, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ ఐఏఎస్, సంబంధిత అధికారులతో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్‌జిల్లా లోనే అతి ప్రాచీనమైన, ప్రముఖ్యత కలిగిన ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని దేవాదాయ శాఖ అధికారులను కోరారు. చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి 5 కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రతిపాదనలు సిద్ధంచేయాలని ఆలయ ఆవరణలో ఉన్న ఆక్రమణలు తొలగించేం దుకు చర్యలు తీసుకోవాలనిఅన్నారు. ఆలయ అర్చకు ల నియామకానికి సంబందించిన ఫైల్ పెండింగ్‌లో ఉందని వెంటనే అర్చకుల నియామక ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఆలయ సందర్శనకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. అలాగే మరో ప్రాచీన ఆలయం అయిన జీడికల్ రామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి సైతం 5 కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. వచ్చే నెల 4నుండి స్వామి వారి బ్రహ్మోత్స వాల నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని వెల్లడించారు. నవాబ్ పేట కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధికి సంబం ధించిన 1.03 కోట్ల పనుల ప్రతిపాదనల ఫైల్ పరిపాల న అనుమతికోసం పెండింగ్ లో ఉందని వెంటనే 1.03 కోట్ల అభివృద్ధిపనులకు మంజూరుఇవ్వాలని కోరారు. ఆలయ ఆవరణలో ప్రహరీ గోడ నిర్మాణం తో పాటు కోతుల బెడద అధికంగా ఉన్నందున సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు తిరుమలనాథ స్వామి ఆలయానికి సంబందించిన 1.09 ఎకరాల దేవాదాయ శాఖ భూమి అన్యాక్రాంతం కాకుండా మున్సిపాలిటీకి లీజుకు అనుమతి ఇవ్వాల ని కోరారు. మున్సిపాలిటీకి లీజుకు ఇవ్వడం ద్వారా ఆలయ భూమిని రక్షించడంతో పాటు ప్రజలకు ఉప యోగకరంగా మారుతుందని తెలిపారు. జీడికల్ - రామచంద్ర స్వామి ఆలయం, చిల్పూర్ - బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయం, స్టేషన్ ఘనపూర్ - తిరుమలనాథస్వామి ఆలయం,నవాబ్ పేట - కోదండ రామ స్వామి ఆలయం,చిన్నపెండ్యాల- లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, జఫర్ గడ్ - లక్ష్మి నరసింహ స్వామి ఆలయాలకు చెందిన భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతం ,అక్రమణలకు గురి కాకుండా సర్వే చేసి హద్దులు నాటడంతో పాటు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ రామకృష్ణ రావు, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, సంబంధిత దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లబిల్లుల చెల్లింపులో కొత్త కొర్రీలు

- బిఆర్ఎస్ మల్లంపల్లి మండల యూత్ ప్రెసిడెంట్ మొర్రిరాజు యాదవ్



**ములుగు ప్రతినిధి,అక్టోబర్ 28 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులో కొన్నికొత్తగా కొర్రీలు పెట్టడం జరుగుతుందని మొర్రిరాజు యాదవ్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని చెప్పి అందులో అనేక అవక తవకలు జరిగాయి అంటే మళ్లీ లబ్ధిదారుల ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పుడు స్లాబ్ పడి ఇల్లు పూర్తయ్యే సమయంలో మూడో విడతలో రెండు లక్షల రూపాయల నుండి 60 వేల రూపాయలు ఉపాధి హామీ పథకం కింద ఇస్తామనడం ద్వారా ఈ ప్రభుత్వం లబ్ధిదారులను మోసం చేసినట్టు అవుతుంది. ఇలా చేయడం చాలా దురదృష్టకరం. దీని ద్వారా లబ్ధిదారుల మీద భారంపడి అనేకమంది ఇబ్బందులకు గురి అవుతారని ఇప్పటికే కొంతమందికి డబ్బులు పడక ఇబ్బంది పడుతుంటే అప్పుచేసి మరి ఇల్లు కట్టుకున్న వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 60 వేల రూపాయలు ఉపాధి హామీ పథకం ద్వారా ఇవ్వాలన్న నిర్ణయాన్నిప్రభుత్వం మరొకసారి పునరాలోచనచేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం ద్వారా 60 వేల రూపాయలు ఇవ్వడం కాకుండా నేరుగాలబ్ధిదారుల ఖాతాలోనే డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్, జిల్లా యూత్ అధికార ప్రతినిధి రేణుకుంట్ల సురేష్, జిల్లా యూత్ నాయకులు చోటు మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోల్లు చేయాలి

### కలెక్టర్ వెంకటేష్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 28 (జనంసాక్షి) :** రైతులు ఖరీఫ్ కాలంలో వేసిన వరి ధాన్యం మార్కెట్కు అమ్మకానికి వస్తుండడంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి ధాన్యం సేకరించాలని కలెక్టర్ వెంకటేష్ అన్నారు. మంగళవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా మార్కెటింగ్, వ్యవసాయ శాఖ , ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను అందించా లని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో గిన్ని బ స్తాలు సరిపడ అందుబాటులో ఉంచాలని అన్నారు. సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు మాట్లాడుతూ రైతులకు ఇబ్బందు లేకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. వర్షాకాలంలో రైతులకు ఎట్లా అయితే ఎరువులు పంపిణీ చేశారో.. అదేవిధంగా రైతులకు ఇబ్బందులేకుండా వరి ధాన్యం కొనుగోలు జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ డేవిడ్, డిఆర్ఓ లోకేష్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ జస్వంత్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, డీసీఎంఎస్ చైర్మన్ మంతయ్య, కాగజ్ నగర్, జైలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు సిద్ధల దేవయ్య, విశ్వనాథ్ వివిధ మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# దేశభక్తి, సామాజిక బాధ్యతల్లో యువత ముందుండాలి

- జిల్లాస్థాయి పాదయాత్రలను విజయవంతం చేయాలి
- మేర యువ భారత్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** దేశభక్తి, సామాజిక బాధ్యతల్లో యువత ముందుండాలని, జిల్లాస్థాయి పాదయాత్రలను విజయవంతం చేయాలని మేర యువ భారత్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్ ద్వారా వికసిత భారత్ పాదయాత్రలను నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మేర యువ భారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ పాల్గొని పాదయాత్ర వివరాలను వెల్లడించారు. భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదినాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వం తరపున కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత్ ద్వారా ఈ నెల 6న సర్దార్ 150 ఐక్యత మార్చి పేరుతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. భారతదేశం ఖ్యాతిని చాటి చెప్పడం, మన ప్రజాస్వామ్య అంశాలను పరిపుష్టం చేయడంతో పాటుగా దేశం కోసం పాటుపడిన త్యాగధనులను స్మరించుకుంటూ యువతలో ఐక్యత భావాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం రూపదిద్దుకుందని చెప్పారు. దేశ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం ఆలోచనను అనుసరించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రూపొందిన ఈ కార్యక్రమంలో కీలకమైన ప్రతి ఒక్కరిని యువత నుంచి వయోవృద్ధుల వరకు అందరూ పాలుపంచుకునేలా చేయనుందన్నారు. దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యాన్ని ముఖ్యంగా యువత ద్వారా స్పష్టంగా బలోపేతం చేస్తూ భారత జాతి నిర్మాణంలో శ్రమించిన జాతీయ నాయకులకి ఘన నివాళి అర్పించనుందని వివరించారు. ఐక్యత, దేశభక్తి, సామాజిక బాధ్యతలను దేశ యువతలో పెంపొందించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా భారతదేశాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి నేతల త్యాగాలను స్మరించుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా డిజిటల్ దశ విధానంలో సోషల్ మీడియా వ్యాస రచన, యంగ్ లీడర్స్ ప్రోగ్రాం, క్విజ్ కాంపిటీషన్స్ ఉండనున్నాయన్నారు. యూనిటీ మార్చ్ దేశవ్యాప్తంగా నిర్వహించనున్నారని, జిల్లాస్థాయి పాదయాత్రలు ఈ నెల 31 నుంచి నవంబర్ 25 వరకు, అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో అన్ని జిల్లాల్లో మూడు రోజులపాటు 8 నుంచి పది కిలోమీటర్ల ప్రాంతాన్ని అనుసంధానం చేసేలా పాదయాత్రలు నిర్వహించనున్నారని తెలిపారు. ముందస్తు కార్యక్రమాల్లో భాగంగా హెల్త్ క్యాంప్స్, సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితంపై ప్రసంగాలు, డ్రగ్స్ రహిత భారత దేశం ప్రతిజ్ఞలు చేయనున్నారని, పాదయాత్రలో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి లేదా విగ్రహానికి నివాళులర్పించడం, ఆత్మ నిర్భరభారత్ ప్రతిజ్ఞ చేయటం, ఏక భారత్ ఆత్మ నిర్వర్భారత్ వంటి వాటిపై సాంస్కృతిక కార్యక్రమాలు, సర్టిఫికెట్ల ప్రధానం లాంటి కార్యక్రమాలు ఉంటాయని ఆయన వివరించారు. ఈ సమావే శంలో జిల్లా క్రీడల శాఖ అధికారి రఘు, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ సూరునేని శ్రీధర్, ఎన్ఎస్ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ యుగేందర్, నామినేట్ చేయబడిన నేతలు కన్నం యుగేందర్, రవికిరణ్, గాలిఫ్ పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

**కడెం అక్టోబర్ 28(జనంసాక్షి):** పేకాట స్థావరంపై పోలీసులు దాడులు చేసిన ఘటన కడెం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కడెం ఎస్సై సాయి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పాండ్వాపూర్ మరియు నవాబుపేట గ్రామంలోని శివారులో గల అడవి ప్రాంతంలో సోమవారం రోజున పలువురు పేకాట ఆడుతున్నారని వచ్చిన సమాచారం మేరకు ఘటన స్థలాన్ని చేరుకోవడం జరిగిందని అన్నారు. పేకాట ఆడుతున్న వారిలో పాండాపూర్ గ్రామానికి చెందిన వారు ఆరుగురుగ అంబర్ పేట్ గ్రామానికి చెందిన వ్యక్తి ఒకరిగా గుర్తించారు. ఏడుగురిని అదుపులోకి తీసుకొని వారి నుండి 3550 రూపాయల నగదు, ఆరు సెల్ఫోన్లు, 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, వారిని అదుపు లోకి తీసుకొని, మంగళవారం రోజున కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి కిరణ్ తెలిపారు. మిగతా వివరాలు తెలియాల్సి ఉంది.

## ధాన్యం కొనుగోళ్లలో సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 28 (జనంసాక్షి) :** వరి ధాన్యం కొనుగోలలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టోరేట్ లో ధాన్యం కొనుగోలులో ఎదురయ్యే సమస్యల పై ఫిర్యాదుల స్వీకరణకు ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం మిల్లుకు చేరేవరకు పర్యవేక్షణపై ఫిర్యాదుల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తుందని తెలిపారు. కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదుల స్వీకరణకు అధికారులకు విధులు కేటాయించినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు, లారీలు, గోనె సంచులు, కొనుగోళ్ల ప్రక్రియ మానిటరింగ్, తదితర సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ నెంబరు 7330751364 ను సంప్రదించవచ్చునని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సంబంధిత అంశాలపై ఫిర్యాదుల కోసం ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ సేవలను జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, పౌరసరఫరాల శాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**ఆత్మకూరు, అక్టోబర్ 28 (జనంసాక్షి) :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పరకాల డివిజన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఆత్మకూర్ సిఐ సంతోష్, ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేసినారు. రక్త దానం చేసిన ఎన్ హెచ్ ఆర్సి ఆత్మకూర్ మండల అధ్యక్షుడు కలకోట్ల రాజేష్, ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్ ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మండలంలోని గ్రామాలయూత్ నాయకులు పాల్గొన్నారు.

## ఎంజెపి పెద్దాపూర్ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### పాఠశాలలో వసతులను గురించి ఆరా తీసిన కలెక్టర్



**ఆత్మకూరు, అక్టోబర్ 28 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా గూడెప్పాడ్ వద్ద ఉన్న ఆత్మకూరు మండలం పెద్దాపూర్ కు సంబంధించిన మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 8,9,10వ తరగతుల విద్యార్థినులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. వారి విద్యా ప్రగతిని, పాఠశాల వసతులను గురించి విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలోని కిచెన్ షెడ్ ను పరిశీలించి వంట నిర్వాహకులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైద్య,నర్సింగ్ కళాశాలల నిర్మాణ పనులు వేగవంతం

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ రూరల్,అక్టోబర్ 28 (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని వైద్య కళాశా ల,నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు .ఆర్అండ్బీ శాఖ పరిధిలో జరుగుతున్న ఈ పనులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాయని కలెక్టర్ ? తెలిపారు.మొత్తం 25 ఎకరాల విస్తీర్ణంలో కళాశాల భవనాలు,రహదారులు,ఇతర మౌలిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.కళాశాల ప్రధాన భవనం ,రోడ్డు నిర్మాణం, బాలుర,బాలికల వసతి గృహాలు,ప్రిన్సిపల్, సూపరిం టెండెంట్ వసతి గృహాలు,అతిథి గృహం, ఇతర విభాగాల పనులు ప్రస్తుతం ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు వైద్య విద్యను అభ్యసి ంచేందుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడానికి,అన్ని సదుపా యాలతో కూడిన ఆధునిక కళాశాలను రూపుదిద్దుతున్నామని కలెక్టర్ తెలిపారు.

## నూతన ఎంపీడీవోను కలిసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ నాయకులు

**చెన్నారావుపేట, అక్టోబర్ 28(జనంసాక్షి):** నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో వెంకట శివానంద్ ను ఎన్ హెచ్ ఆర్ సి(నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ) జిల్లా, మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన కు పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ , మండల అధ్యక్షులు మంద నరేష్, అధికార ప్రతినిధి భూక్య రాజు, మండల కమిటీ సభ్యులు శివ, భాస్కర్, చందర్, కొర్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం

**పరకాల, అక్టోబర్ 28 (జనంసాక్షి):** పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం సందర్భంగా పరకాల డివిజన్ పోలీసు ఆధ్వర్యంలో పరకాల డీపీఆర్ గార్డెన్‌లో రక్తదాన శిబిరం మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు రక్తదానం చేయగా, పోలీస్ సిబ్బంది కూడా సేవాస్ఫూర్తితో ముందుకు వచ్చి దాదాపు 140 మంది రక్తదానం చేశారు. అనంతరం వారికి ధృవపత్రాలు అందజేశారు. రక్తదాన శిబిరంలో పరకాల సీఐ వీ క్రాంతి కుమార్ తో పాటు దామర, ఆత్మకూరు, శాయంపేట సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.



## ఈ నెల 30 న రాష్ట్ర వ్యాప్త విద్య సంస్థల బందును విజయవంతం చేయండి




**తొర్రూరు అక్టోబర్ 28 ( జనం సాక్షి) :** ఈ నెల 30వ తేదీన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర వ్యాప్త విద్య సంస్థల బందు ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా నాయకులు ఎండి అమీర్ అన్నారు మంగళవారం రోజున తొర్రూరు పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యార్థులకు దొంగ హామీలు ఇచ్చి గద్దనెక్కారు అన్నారు గత మూడు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8,150 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉంది అన్నారు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు పిజి కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో బందుకు బందుకు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి ,1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్య రంగ సమస్యల పై అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రియంబర్స్మెంట్ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలు మరియు ఇంజనీరింగ్ కళాశాలలు యూనివర్సిటీలు బందుకు పిలుపునివ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ బందులో విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల అధ్యక్షులు బన్నీ మండల కార్యదర్శి మహేష్, మండల కమిటీ సభ్యులు సమీర్, కార్తీక్, యశ్వంత్, శృతి తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**పెద్దవంగర అక్టోబర్ 28(జనం సాక్షి)** బాల్య మిత్రులు, కలిసే చదువుకున్నారు. వారిలో ఎవరికి.. ఏ ఆపద వచ్చినా, మేమున్నామని.. భరోసా కల్పిస్తున్నారు. కష్టకాలంలో ఉన్న స్నేహితులకు తమకు తోచిన సహాయం అందిస్తూ.. పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. కొడకండ్ల ఉన్నత పాఠశాలలో 2003-04 లో పదో తరగతి చదువుకున్న పూర్వం విద్యార్థులు.. గత కొంతకాలంగా తమ మిత్రులు ఎవరు ఏ ఆపదలో ఉన్న ఆదుకోవాడానికి ముందుకు వస్తున్నారు. వారు ఇప్పటికే ఆపదలో ఉన్న పది మంది తోటి మిత్రులకు ఆర్థిక సాయం అందించి, మైత్రి అన్న మాటకు సరైన నిర్వచనాన్ని అందించారు. కాగా మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన జిన్న రామానుజం (38) ఇటీవల జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బాల్య మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. రూ. 19,500 సేకరించిన నగదు ను మంగళవారం మిత్రుడి కుటుంబానికి అందజేశారు. అనంతరం బాల్య మిత్రులు మహేందర్, షన్న మాట్లాడుతూ.. ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్త మిత్రుడు దూరం కావడం చాలా బాధాకరమన్నారు. భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆదరాభిమానాలు, ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయన్నారు. కార్యక్రమంలో భార్య రమ్య,బాల్య మిత్రులు మహేందర్, ఎండీ షన్న, శ్రావణ్, నాగరాజు, కృష్ణ, పూలమ్మ, రాము, సమ్మయ్య, జంపయ్య, మల్లయ్య, అశోక్, శైలజ, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

### నవంబర్ 3న,మరవీరుల బహిరంగ సభను జయప్రదం చేయండి

**గూడూరు,అక్టోబర్ 28(జనంసాక్షి):**నవంబర్ 3న,గూడూరు మండల కేంద్రంలో జరిగే అమర వీరుల బహిరంగ సభను జయప్రదం చేయాలనీ సిపిఐ ఎంఎల్ గూడూరు మండల నాయకులు కొటేం అచ్చన్న పిలుపునిచ్చారు. మంగళవారం గూడూరు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నవంబర్ 1 నుండి 9 వరకు జరుగు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ రాసూరి యాకన్న,విక్రమ్,చిన్నం కోటి ల సంస్మరణ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో నాయకులకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా కొటేం అచ్చన్న మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం,ఈ దేశ విముక్తి కోసం సాయుధ పోరాటమే సరైన మార్గం అని నమ్మి, అమరుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నిర్మించిన గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో భాగస్వాములై,ఆదివాసి ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో సామాన్య పేద మధ్య తరగతి బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక పోరాటాలను చేసి విప్లవోద్యమంలో అమరులైన వీరులను స్మరిస్తూ నవంబర్ 3న గూడూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న బహిరంగ సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు కొటేం వజ్జన్న,అడ్డూరి తిరుపతక్క,టేకుమట్ల సమ్మయ్య,కొటెం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.




### వరి కోత పనులను రైతులు వాయిదా వేసుకోవాలి

**గూడూరు,అక్టోబర్ 28జనంసాక్షి ):**మొంథా తుఫాను ప్రభావంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వాతావరణ శాఖ (ఐఎండి) భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో రైతులు మరియు వరి కోత యంత్రాల (హార్వెస్టర్) యజమానులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి ఎండీ అబ్దుల్ మాలిక్ రైతులకు సూచించారు.మండలంలో వర్షాలు విస్తారంగా కురిసే అవకాశం ఉన్నందున, ఇప్పటికే పంటలు కోతకు సిద్ధంగా ఉన్న రైతులు, తాత్కాలికంగా కోత పనులను వాయిదా వేసుకోవడం ద్వారా ధాన్యం నాణ్యతను కాపాడుకోవాలని సూచించారు.అలాగే వర్షాలు తగ్గిన తరువాత మాత్రమే కోత పనులు ప్రారంభించాలన్నారు.రైతులు వాతావరణ సూచనలను గమనిస్తూ వ్యవసాయ శాఖ సూచనలను పాటించాలన్నారు. అవసరమైన సమాచారం కోసం రైతులు తమ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించవచ్చని తెలిపారు.

## పోలీస్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌజ్



**పాలకుర్తి, అక్టోబర్ 29 (జనంసాక్షి)** పోలీస్ అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పోలీస్ విధుల్లో ఉపయోగించే ఆయుదాలు, తుపాకులు, సమాచార వ్యవస్థ, రక్షణ కోసం ఉపయోగించే పరికరాలను సీఐ జానకిరాంరెడ్డి వివరించారు. ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని వాటివల్ల జీవితం నాశనం అవుతుందని తెలి పారు. మత్తు పదార్థాలు వల్ల కలిగే అనార్థలపై చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఎవరైన మత్తు పదార్థాలు బానిస అయినా అక్రమ రవాణాకు పాల్పడినా, విక్రయించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అంతే కాకుండా డ్రంక్ అండ్ డ్రైవ్. 100 డయల్ పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడిన వారు 1930కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు దూలం పవన్ కుమార్, లింగారెడ్డి, సిబ్బంది సోమిరెడ్డి, రవీందర్, సంపత్ కుమార్. కానిస్టేబుళ్లు, యాకన్న, అశ్విని, ప్రశాంత్. రోహిత్. తదితరులు ఉన్నారు.

## డాక్టర్ మమత ఆధ్వర్యంలో పశువులకు గాలి టీకాలు



**నెక్కొండ, అక్టోబర్ 28( జనం సాక్షి )** నెక్కొండ మండలం కేంద్రంలోని పశువుల మండల అధికారి డాక్టర్ మమత ఆధ్వర్యంలోగాలికుంటు వైరస్ సోకడం వలన పశువులలో ఉత్పాదక శక్తి,పునరుత్పత్తి సామర్థ్యం తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ వ్యాధి సంభవించడం వల్ల రైతులు ఆర్థికంగా ఎక్కువ నష్టం సంభవిస్తుంది. నాలుగు నెలలు దాటిన దూడలు మరియు పెద్ద పశువులకు ఏడాదికి రెండుసార్లు అనగా ఆరు నెలలకు ఒకసారి కచ్చితంగా గాలికుంటు టీకాలు వేయించుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ బయోలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ సహాయ సంచాలకులు డాక్టర్ రజిని పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల సహాయ సంచాలకులు డాక్టర్ నాగమణి పాల్గొన్నారు.

## సింగరేణి ఆస్తులను ఇతరులకు ఇస్తే ఊరుకునేది లేదు

### సింగరేణి కమ్యూనిటీ హాల్ కార్మికుల అవసరాల కోసం వాడాలి

### ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రమేష్




**భూపాలపల్లి, అక్టోబర్ 28 (జనం సాక్షి):**సింగరేణి ఆస్తులను ఇతరులకు ఇస్తే ఊరుకునేది లేదని, ఆస్తులను ఇతరుల అవసరాలకు కాకుండా సింగరేణి కార్మికుల అవసరాల కోసం వినియోగించాలని సెక్రటరీ మోట పలుకుల రమేష్ అన్నారు. మంగళవారం భూపాలపల్లి ఏఐటీయూసీ కొమురయ్య భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో బస్టాండ్ వద్ద ఉన్న సింగరేణి కమ్యూనిటీ హాల్ ను గతంలో ఎస్పి కార్యాలయాల అవసరాల రీత్యా ఇవ్వడం జరిగిందని, ప్రస్తుతం దాన్ని పోలీస్ వాళ్ల నుండి సింగరేణి తీసుకోవడం జరిగిందని దాన్ని మళ్ళీ కోర్టు అవసరాల కోసం ఇవ్వడం కోసం సరైనది కాదన్నారు. సింగరేణి కమ్యూనిటీ హాల్ కార్మికుల అవసరాల కోసం వినియోగించాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. లేదంటే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సింగరేణి ఆస్తులను ఇతరుల అవసరాలకు ఇస్తే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా రమేష్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్ పాషా, రాజ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి సోగకుండా పశువులకు టీకాలు



**శాయంపేట, అక్టోబర్ 28 (జనం సాక్షి)**శాయంపేట మండలంలోని పశుసంపదలో అగ్రస్థా నం నిలిచిన నూర్జహాన్ పల్లి గ్రామంలో ఉన్నటు వంటి పశువులకు స్థానిక పశు వైద్యాధికారి సునిల్ మరియు ప్రజ్వాల్ సంస్థ సంయుక్తంగా గ్రామం లోని 150 తెల్లజాతి పశువులకు, 40 నల్ల జాతి పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేశారు. ఈ సందర్భంగా ప్రజ్వాల్ సంస్థ గ్రామ కార్యకర్త తరాల తిరుపతి మాట్లాడుతూ మూగజీవాలు వాటి బాధలను చెప్పలేవని ముందుగానే రైతులు నివారణకు టీకాలు వేయించి మూగజీవాలను రక్షించు కోవాలని రైతులు ఆర్థికంగా నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశవైద్య సిబ్బంది రవి, రమేష్ బాబు, సదానందం, నవ యుగ సొసైటి డైరెక్టర్ అల్లే రాజీరు, శ్రీపతి రామకోటి, చెల్పూరి రామచంద్ర , కుమారస్వామి , అనిల్, గోపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నిర్లక్ష్యం..!

బోడ మాణిక్యం తండాలో 7 ఇళ్లకు 6 ప్రారంభం 1 ప్రారంభం కాలేదు. భోజేరువులో 11 ఇళ్లకు 8 ప్రారంభం 3 ప్రారంభం కాలేదు. చెన్నారావుపేటలో 44 ఇళ్లకు 17 ప్రారంభం 27 ప్రారంభం కాలేదు. చెరువు కొమ్ము తండాలో 8 ఇళ్లకు 4 ఇల్లు ప్రారంభం 4 ప్రారంభం కాలేదు. ధర్మ తండాలో 7 ఇళ్లకు 6 ప్రారంభం 1 ప్రారంభం కాలేదు. గొల్లభామ తండాలో 6 ఇళ్లకు 5 ప్రారంభం 1 ప్రారంభం కాలేదు. జల్లిలో 27 ఇళ్లకు 20 ప్రారంభం ఏడు ప్రారంభం కాలేదు. జోజిపేట నారాయణ తండాలో 8 ఇళ్లకు 5 ప్రారంభం 3 ప్రారంభం కాలేదు. ఖాదర్ పేటలో 12 ఇళ్లకు 10 ప్రారంభం 2 ప్రారంభం కాలేదు. కోనాపురంలో 30 ఇళ్లకు 22 ప్రారంభం 8 ప్రారంభం కాలేదు. లింగగిరి లో 23 ఇళ్లకు 21 ప్రారంభం 2 ప్రారంభం కాలేదు. లింగాపురంలో 19 ఇళ్లకు 18 ప్రారంభం 1 ప్రారంభానికి నోచుకోలేదు. పాపయ్య పేటలో 28 ఇళ్లకు 24 ప్రారంభం 4 ప్రారంభం కాలేదు. పత్తి నాయక్ తండాలో 13 ఇళ్లకు 7 ప్రారంభం 6 ప్రారంభం కాలేదు. శంకరం తండాలో 7 ఇళ్లకు 6 ప్రారంభం 1 ప్రారంభం కాలేదు. సూర్యాపేట తండాలో 6 ఇళ్లకు 5 ప్రారంభం 1 ప్రారంభం కాలేదు. తిమ్మరాయిని పహాడ్ లో 18 ఇళ్లకు 14 ప్రారంభం 4 ప్రారంభం కాలేదు. తోపనగడ్డ తండాలో 6 ఇళ్లకు 5 ప్రారంభం 1 ప్రారంభం కాలేదు. ఉప్పరపల్లి లో 39 ఇళ్లకు 23 ప్రారంభం 16 ఇండ్లు ప్రారంభం కాలేదు. ఎల్లయ్యగూడెంలో 14 ఇళ్లకు 13 ప్రారంభం 1 ప్రారంభానికి నోచుకోలేదు. కేవలం కాల్ నాయక్ తండాలో 9 ఇళ్లకు 9, గొల్లపల్లెలో 5 ఇండ్లకు 5, జీడిగడ్డ తండాలో 7 ఇళ్లకు 7, కంది గడ్డ తండాలో 5 ఇళ్లకు 5, పుల్లయ్య బోడు తండాలో 5 ఇళ్లకు 5 ఇల్లు ప్రారంభమై వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయి.

**స్లాబ్ దశలోనే ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం...**

మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణాన్ని చేపట్టాలని హౌసింగ్ అధికారులు నిర్ణయించారు. ప్రభుత్వం 45 రోజుల్లో మోడల్ హౌస్ నిర్మాణ పనులను పూర్తి చేసి ఇందిరమ్మ లబ్ధిదారులకు దిశా నిర్దేశం చేయాల్సి ఉంది. కాని నిర్మాణ పనులు ప్రారంభించి 9 నెలలు గడుస్తున్న స్లాబ్ నిర్మాణ పనులను చేపట్టి మిగతా పనులను పూర్తి చేయకుండానే వదిలేశారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులే ఇప్పటివరకు పూర్తి కాలేదని గ్రామాలలో నిరుపేద లబ్ధిదారులు సకాలంలో ఎలా పూర్తి చేస్తారని పలువురు బహాటంగా విమర్శలు చేస్తూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. రూ.5 లక్షల వ్యయంతో చేపట్టిన ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనుల జాప్యానికి గల కారణాలు ఏమిటో అర్థం కావడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడమా... లేక అధికారుల పట్టింపు లేని తనమా.. ఇంకా ఇతర ఏమైనా కారణాలు ఉన్నాయా... అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులు నిలిచిపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారి పోతుందన్న చర్చ మండలంలో జోరుగా కొనసాగుతోంది.

**అర్హులైన ఇతరులకు అవకాశం కల్పించాలి...**

175 మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి ముందుకు రావడం లేదు. వారి స్థానాల్లో అర్హులైన నిరుపేదలు గ్రామాలలో చాలామంది ఉన్నారు. వారికి హౌసింగ్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు అవకాశం కల్పించి జిల్లా కలెక్టర్ సహకారంతో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తే ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించి పనులను చేపడతామని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ఇల్లు మంజూరు అయినా నిర్మించుకోని లబ్ధిదారుల స్థానంలో అర్హులైన కొత్తవారికి అవకాశం కల్పించాలని గ్రామాలలోని నిరుపేద లబ్ధిదారులు, పలువురు వేడుకుంటున్నారు.

## గ్రంథాలయంలో చదువుకునే నిరుద్యోగులకు సౌకర్యాలు కల్పిస్తాం

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య**



నేరడిగొండ అక్టోబర్ 28 (జనంసాక్షి) : గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య పేర్కొన్నారు. మంగళవారం రోజున మండలంలోని గ్రంథాలయాన్ని ఆయన సందర్శించి గ్రంథాలయంలో రిజిస్టర్లను పరిశీలించారు. గ్రంథాలయానికి రోజు ఎంత మంది వస్తున్నారని, సంబంధిత పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా లేదా అని గ్రంథాలయ సిబ్బందిని వకాబు చేశారు.ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, ఇక్కడే చదువుకునే ఏర్పాట్లు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొడ్డు గంగారెడ్డి బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి అనుపట్ల సంజీవ్ గట్టు అశోక్ రమేష్ యువ నాయకులు యండి సద్దాం లైబ్రేరియన్ శ్రీకాంత్ గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## భూపాలపల్లి ఆర్టీసీ డిపో తనిఖీ

**రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్**

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): భూపాలపల్లి ఆర్టీసీ డిపోను మంగళవారం కరీంనగర్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలోమాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిపోలోని అన్ని విభాగాలపై సమగ్ర సమీక్ష నిర్వహించి, విలువైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. కొత్తగా ప్రవేశపెట్టిన 6300 లక్ష్యం గురించి వివరిస్తూ, 6 కేఎంపిఎల్ సాధన, 3 లక్షల టైర్ మైలేజ్, సున్నా బ్రేక్‌డౌన్లు, సున్నా యాక్సిడెంట్లు లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. అదనంగా మెకానిక్స్, సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించి, డిపో స్థాయిలో సమర్థవంతమైన పనుల అమలుకు చర్యలు చేపట్టాలని సూచించారు. టి20 సమావేశాలు, సిబ్బంది ఆరోగ్యం, యోగ సాధన ప్రాముఖ్యత గురించి కూడా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రస్తావించారు. సిబ్బంది ఆరోగ్యంగా, ఒత్తిడి రహితంగా పనిచేయడానికి యోగ సాధనను అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఇందు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 28 (జనంసాక్షి) : ప్రభుత్వం మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను రోడ్లు భవనాల శాఖ డి. ఈ. సజ్జత్ భాషా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించేందుకు వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసేందుకు 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వైద్య వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



నిర్మల్ రూరల్,అక్టోబర్ 28(జనంసాక్షి) : జిల్లాలో వైద్య వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైద్య వ్యర్థాల నిర్వహణపై (బయో మెడికల్ వేస్టేజ్ మేనేజ్మెంట్)అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జిల్లాలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుపత్రులు,నర్సింగ్ హోమ్ లు,వ్యాధి నిర్ధారణ కేంద్రాలు,పశు ఆసుపత్రులు,వైద్య శిబిరాల్లో నుంచి నిరంతరం వైద్య వ్యర్థాల సేకరించి, ప్రభుత్వం నిర్ధారించిన శాస్త్రీయ పద్ధతుల్లో సేకరించి,నిర్వీర్యం చేయాలని అన్నారు. ఆసుపత్రుల నిర్వాహకులు నిబంధనల ప్రకారం ప్రత్యేకంగా వైద్య వ్యర్థాలు సేకరించాలన్నారు.వైద్య వ్యర్థాలను ఎట్టి పరిస్థితుల్లో నిబంధనలకు వ్యతిరేకంగా బయట పారివేయరాదని అన్నారు. ఇలా చేస్తే పర్యావరణానికి ఎంతో ప్రమాదం కలుగుతుందని తెలిపారు.ఇందుకు గాను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు.అన్ని ఆసుపత్రులు తప్పనిసరిగా కాలుష్య నియంత్రణ అనుమతులు కలిగి ఉండాలని వివరించారు.అనుమతుల గడువులు ముగిస్తే ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకుంటూ ఉండాలని తెలిపారు. అనుమతులు లేని,రెన్యువల్ చేసుకోని ఆసుపత్రులను గుర్తించి,కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్, వైద్యులు డాక్టర్ సురేష్, వైద్య, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి సోయా పంట కొనుగోళ్లు ప్రారంభం



నిర్మల్ బ్యూరో, అక్టోబర్28 (జనంసాక్షి) : నిర్మల్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో బుధవారం నుండి సోయా కొనుగోలు ప్రారంభిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి మంగళవారం తెలిపారు. రైతులు పండించిన సోయా పంటను తొందరగా కొనుగోలు చేసేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీ హరిరావు తీసుకువెళ్లారని తెలిపారు. వెంటనే స్పందించి కొనుగోళ్లు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. సోయాబీన్ పంటకు ప్రభుత్వం క్వింటాలుకు రూ.5,328 చొప్పున మద్దతు ధరను ప్రకటించిందని అన్నారు.

## పోగొట్టుకున్న బ్యాగును తిరిగి బాధితులకు అందించిన పోలీసులు



ఆదిలాబాద్ ప్రతినిధి. (జనంసాక్షి): పోగొట్టుకున్న వారి బ్యాగును తిరిగి బాధితులకు అందించిన పోలీసులకు శభాష్ అంటున్నారు జిల్లా ప్రజలు వివరాల ప్రకారం ఆదిలాబాద్ సబ్ కంట్రోల్ లో విధులు నిర్వర్తిస్తున్న ఏఆర్ఎస్ఐ ఎల్ దినకర్ వద్దకు బాధితురాలు సునీత ఉట్నూర్ ఎక్స్ రోడ్డు నివాసి, దీపావళి పండుగ నిమిత్తం సొంత ఊరుకు మహారాష్ట్రకు వెళ్లి ట్రైన్ లో తిరిగి వచ్చి రైల్వే స్టేషన్ నుండి ఆటోలో బస్టాండ్ కు వచ్చింది ఈ క్రమంలో ఆటోలో తన బంగారు ఆభరణాలు మరియు వెండి ఆభరణాలు కలిగిన బ్యాగును మరిచిపోయింది. ఈ విషయంపై వెంటనే ఆదిలాబాద్ బస్టాండ్ లో గల పోలీస్ సబ్ కంట్రోల్లో ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన ఏ ఆర్ ఎస్సై ఎల్ దినకర్ మరియు మహిళ కానిస్టేబుల్ అపర్ణ లు కలిసి బాధితురాలు సునీత పిల్లలు తెలిపిన ఆధారాల ప్రకారం ఆటో కొరకై అన్వేషించగా ఆటోడ్రైవర్ జావిద్ నిజాయితీగా ఉంటూ తిరిగి తన బ్యాగును సబ్ కంట్రోల్ పోలీసులకు ఇవ్వగా, వీరందరూ బాధితురాలికి తిరిగి బ్యాగును అప్పగించారు. ఈసందర్భంగా డీఎస్పీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణ లో నిజాయితీగా త్వరగా స్పందించి, ఆటో కోసం వెంటనే అన్వేషించి దర్యాప్తు జరిపి బాధితులకు న్యాయం చేసే విధంగా కృషి చేసిన సిబ్బందిని సిబ్బందిని ప్రత్యేకంగా అభినం దించారు. ఆటో డ్రైవర్ జావిద్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం



నిర్మల్ బ్యూరో, అక్టోబర్28(జనంసాక్షి) : నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో శాంతినగర్లో జరిగిన ప్రత్యేక శిబిరంలో వాలంటీర్లు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. పర్యావరణ పరిశుభ్రత, చెట్ల పెంపకంపై అవగాహన కల్పించారు. మధ్యాహ్నం కాదార్ల రవీంద్ర వ్యక్తిత్వ వికాసం, నాయకత్వంపై విద్యార్థులకు స్ఫూర్తిదాయక ఉపన్యాసం ఇచ్చారు. అనంతరం మహిళా సాధికారత సెల్ (మిషన్ శక్తి) ఆధ్వర్యంలో జ్యోతి, మౌనిక, శైలజా మేడమ్స్ మహిళా సాధికారత, లింగ సమానత్వంపై మాట్లాడారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 28, (జనంసాక్షి)** : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి. సి. పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్, రెవెన్యూ, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ పై పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. నవంబర్ 1 నుండి 7వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు, తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్



ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారుల సంస్థ అధికారులు హైదరాబాదు%-%కరీంనగర్%-%చంద్రాపూర్ రహదారిపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, బాసర%-%లక్సెట్టిపేట్ రహదారిపై (రాష్ట్రీయ రహదారి%-%24) ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటున్నందున భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలపై చర్యలు తీసుకోవాలని, టోల్‌గేట్ వద్ద నిలిపి వున్న వాహనాలను తక్షణమే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు అధికారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు సెల్లార్ స్థలాలు కేవలం పార్కింగ్ కోసం మాత్రమే ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని, నాళాలపై అనధికార నిర్మాణాలను వెంటనే తొలగించాలనీ, సంబంధిత భవన యజమానులకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. జాతీయ రహదారి 363 పక్కన ఉన్న అక్రమ హోటళ్లు, వ్యాపార కార్యకలాపాలను వెంటనే తొలగించాలని, విద్యుత్ శాఖ అధికారులు రహదారుల మధ్య ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని, మిషన్ భాగీరథ పైప్‌లైన్లు రహదారి అంచుల్లో పాతే ముందు ఆర్ అండ్ బి శాఖ అనుమతి తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కేజ్ వీల్స్, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపివేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. కూరగాయల వ్యాపారులు రోడ్లపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శ్రీరాంపూర్ బస్ స్టాండ్ వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు బస్ స్టాండ్ వెనుక భాగానికి మార్చాలని, బస్ స్టాండ్‌కు సంబంధించిన అటవీ అనుమతి ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు.



# కరుణించండి 'మహాప్రభో'...!

**ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకునే వారే కరువాయే...!**

**అధికారులకు చెప్పిన చర్యలు శూన్యం....!**

**విష జ్వరాలతో చచ్చిపోయేలా ఉన్నాం...!**

**మంగపేట అక్టోబర్ 28(జనంసాక్షి)** : తమకు రోడ్డు మార్గం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఈ విషయాన్ని అధికారులకు, నాయకులకు చెప్పిన కనీసం పట్టించుకోవడం లేదంటూ కరుణించండి 'మహాప్రభో'...అంటూ మండలంలోని బోరు నర్సాపూర్ గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీవాసులు తమ ఆవేదన వ్యక్తుపరిచారు. గతంలో ఈ కాలనీలో పబ్లిక్ (గ్రామపంచాయతీ) పైపులైన ద్వారా త్రాగునీటిని సరఫరా జరిగేదని తరువాత మిషన్ భగీరథ పనులను చేపట్టి నీటి సరఫరా చేయడం జరిగిందని కాలనీ వాసులు వెల్లడించారు. కానీ ఈ కాలనీకి నూతనంగా సిసి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందని ఆ సమయంలో త్రాగునీటికి సరఫరాయే పైపులైనులు పగిలిపోవడం జరిగిందని ఆ పైపులైను లను మరమ్మతులు చేయకపోవడంతో ఆ నీరంతా రోడ్డుపై చరడంతో చెరువును తలపిస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ విషయాన్ని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని నాయకులకు తెలిపిన చేపిస్తామని మాట చెబుతున్నారే గాని పట్టించుకున్న పాపాన పోవడం లేదని వాపోయారు. ఈ విషయంపై ఎంపీడీవో, ఎంపీఓ, గ్రామ కార్యదర్శులకు తెలిపిన కనీసం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు తెలిపారు. అధికారులు, నాయకులు స్పందించి తక్షణమే రోడ్డుమార్గాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి: డా. గోపాల్ రావు

**మంగపేట అక్టోబర్ 28(జనంసాక్షి)** : వైద్యులు ప్రతిరోజు క్రమం తప్పకుండా సమయాపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు తెలిపారు. మంగళవారం ఆయన మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికతనికి నిర్వహించారు. అనంతరం ఆసుపత్రిలోని ప్రసూతి గదిని పరిశీలించారు. ఆసుపత్రిలోనే డెలివరీ లు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని వైద్యాధికారిని డాక్టర్ స్వప్నత ను ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేసి రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని అలాగే జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను 100 శాతం చేసే విధంగా వైద్యాధికారులు, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం వైద్యాధికారిణి డాక్టర్ స్వప్నిత ఆసుపత్రి లో ఐఎల్ఆర్, బేబీ వామ్మర్ లను వినియోగంలో లేవని వాటిని వెంటనే మరమ్మతులు చేపించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు కు విన్నవించారు. వెంటనే



సానుకూలంగా స్పందించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు వెంటనే వినియోగంలోకి తెచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా తల్లి ఆరోగ్యం, పోషకాహార ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీకాంత్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్ రణధీర్, మానటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు, పల్లె దవఖాన వైద్యుడు గోపగాని తరుణ్, సిహెచ్ఓ శారద, హెల్త్ సూపర్వైజర్స్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్రంపాడు జాతరపై ఎమ్మెల్యే సమీక్ష

**ఆత్మకూరు, అక్టోబర్ 28 (జనంసాక్షి):** అగ్రంపాడు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మంగళవారం ఆత్మకూరు మండలం అగ్రంపాడు గ్రామంలోని



శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతల గద్దె వద్ద జాతర ఏర్పాట్లపై అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అంతకముందు శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జాతర సమయంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అన్నారు.అమ్మవార్లని గద్దెల మీదికి తీసుకవచ్చే సందర్భములో జాతరలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరుగకుండా శాంతి భద్రతల పర్యవేక్షణ బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు.త్రాగునీరు, క్లోరినేషన్ చేయుట,108 వాహనం అదుబాటులో ఉంచుట, 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలని అన్నారు.భక్తుల వాహనాలు పార్కింగ్ చేయుటకు స్థలం, చలవ పందిళ్ళు,క్యూలైన్స్, భోజన సౌకర్యం,మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయటం తదితర అంశాలపై చర్చించారు.చేతి పంపులు బోర్వెల్స్ రిపేర్, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు, రోడ్ల పక్కన చెట్లను తొలిగించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు ఏర్పాటు చేయడం దేవాలయ జాతర ప్రాంగణము, వాహనాలు పార్కింగ్ స్థలములలో లైటింగ్ ఏర్పాటు అమ్మవార్ల గద్దెల చుట్టూ లైటింగ్ డెకరేషన్ ఏర్పాటు చేయటం నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ పి నారాయణ, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సునీత,ఈవో నాగేశ్వరరావు, ఆత్మకూర్ మార్కెట్ చైర్మన్ సునంద–సుధాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం



**తొర్రూరు, అక్టోబర్ 28 (జనం సాక్షి)** : తొర్రూర్ లో కట్టి నిర్మాణం పూర్తయిన 280 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంచాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిరుపేద కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్లను పంచాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎం డి యాకుబ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజు తొర్రూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచాలని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర నుండి దుబ్బ తండ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి నా అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. అనంతరం డబల్ బెడ్ రూమ్ లు పంచాలని డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని నాయకులు అందజేశారు. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న అశోక్ ,యాకుబ్ లు మాట్లాడుతూ అధికారులు, ప్రభుత్వం స్పందించి ఇండ్లు పంపిణీ చేయకుంటే లబ్ధిదారులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల నాయకులు గనుక దర్గయ్య మార్క సాంబయ్య కొమనబోయిన యాకయ్య , జమ్ముల శ్రీను, అమీర్, శోభ, వరలక్ష్మి, అమీనా, సెమినా, భవాని ,రాధా, గద్దల మంజుల, రేణుక, శ్రీలత, బాధ నాగమణి, వసంత, స్వరూప, ఎడ్ల ధర్మయ్య కృష్ణ అఖిల్, రెడ్డేబోయిన నరేష్, సోమయ్య పాల్గొన్నారు.




# 30న విద్యాసంస్థల బంద్‌కు సహకరించాలి

**యూనివర్సిటీ వీసీ కి రిజిస్టర్ కి బంద్ నోటీస్ లు అందజేసిన ఎస్ఎఫ్ఐ..**

**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 28 (జనం సాక్షి)** : ఈ నెల 30 న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే విద్య సంస్థ ల బంద్ ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు మంగళవారం ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో ని ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ లో కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్, రిజిస్టర్ కి బందు కు సహకరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే బంధు నోటీస్ అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేటు డిగ్రీ కళాశాల లు పీజీ కళాశాల లు ఇంజనీరింగ్ కళాశాలలను, యూనివర్సిటీల ను బందు నిర్వహించడం జరుగు తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చదువు ను కోల్పోయే పరిస్థితి ఉందన్నారు ఈ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క మొండి వైఖరిని నిరసిస్తూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బందు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు చెన్నూరి సాయికుమార్ బిరెడ్డి జశ్వంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పవన్ కుమార్ రాజేష్ సూరజ్ రాహుల్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు